RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 168 | మంగళవారం,07, జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

## ప్రశాంత్ కిషోర్‌కు బేషరతు బెయిల్



పాట్నా: బీపీఎస్సీ పరీక్షలు రద్దు చేయాలనే డిమాండ్‌పై నిరాహార దీక్ష చేపట్టి, అరెస్టయిన జన్ సురాజ్ చీఫ్ ప్రశాంత్ కిషోర్ కు పాట్నా కోర్టు ఎలాంటి షరతులు లేకుండా బెయిలు మంజూరు చేసింది. తొలుత ఆయన దీక్షను పోలీసులు సోమవారం ఉదయం భగ్నం చేశారు. అనంతరం సవిల్ కోర్టు ముందు హాజరుపరచగా కోర్టు షరతులతో బెయిల్ మంజూరు చేసింది. అయితే షరతులతో బెయిల్ పొందేందుకు కిషోర్ నిరాకరించారు. జైలుకు వెళ్లేందుకే సుముఖత వ్యక్తం చేశారు.

## సీబీఐ 'భారత్‌పోల్' పోర్టల్‌తో ఇక నేరస్థుల ఆటకట్టు

న్యూఢిల్లీ: అంతర్జాతీయ, స్వదేశీ నేరగాళ్ల నెట్‌వర్క్‌ను ట్రాక్ చేసి పట్టుకోవడం ఇప్పుడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మరింత సులువు కానుంది. విదేశాల నుంచి భారతదేశంలో నేరాలు చేసి అక్కడికి పారిపోవడం, భారతదేశంలోని అజ్ఞాత ప్రాంతాల్లో తలదాచుకునే నేరస్థుల ఆటకట్టించేందుకు కొత్త టెక్నాలజీ అందుబాటులోకి రానుంది. ఈ టెక్నాలజీతో ఇండియన్ పోలీసులు తక్షణమే క్రిమినల్ రికార్డులు షేర్ చేసి ఆ వివరాలను అప్‌లోడ్ చేయడం ద్వారా ఇంటర్‌పోల్‌ను అప్రమత్తం చేయవచ్చు.




## లోయలో పడిన బస్సు

-నలుగురు మృతి, 32 మందికి గాయాలు



బస్సు లోయలో పడిన దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మరణించగా.. మరో32 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన కేరళలోని కొటరక్కర-దిండిగల్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. అందులోభాగంగా క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్రేక్ ఫెయిల్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీస్ ఉన్నతాధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

తమిళనాడులోని తాంజావూర్ పర్యటనకు వెళ్లిన యాత్రికులు తిరిగి స్వస్థలం అలప్పుజా జిల్లాలోని మావెలిక్కరకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఇడుక్కి జిల్లాలోని కల్లివాయల్ ఎస్టేట్ సమీపంలో ఈ రోజు ఉదయం ఈ దుర్ఘటన చోటు చేసుకుందని వివరించారు. ఈ ప్రమాదంలో మరణించిన నలుగురు మృతులు.. అరుణా హరి (55), రామ్మోహన్ (40), సంగీత (45), బిందు ఉన్నితాన్ (59)గా గుర్తించామన్నారు.

# సహకరించండి

- తెలంగాణ అభివృద్ధికి తోడ్పాటునందించండి..
- మీ లక్ష్యసాధనలో భాగమవుతాం
- బందర్-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్‌హైవే, ప్రత్యేక రైల్వే లైన్,
- రీజినల్ రింగ్ రైల్, మెట్రో రెండోదశ మంజూరు చేయండి
- వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ ఏర్పాటుకు అవకాశమివ్వండి
- ప్రధాని నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
- చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన మోదీ
- త్వరలో వందేభారత్ స్లీపర్ రైళ్లు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం కొనసాగాలి: బండి




## ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన సీఎం




న్యూఢిల్లీ: బీజేపీ నేత రమేష్ బిధూరి తనపై చేసిన వ్యాఖ్యలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంటతడి పెట్టారు. రాజకీయాలు ఇంతగా దిగజారిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అతిషి ఇంటిపేరుపై బిధూరి చేసిన వ్యాఖ్యలు వివాదం కావడంతో ఆమె మీడియా ముందుకు వచ్చారు."రాజకీయాలు ఎందుకు ఇంతలా దిగజారిపోయాయి? ఆయన (బిధూరి) పదేళ్లుగా కల్కాజీ నియోజకవర్గానికి చేసిన పనులు ఉంటే వాటి గురించి చెప్పుకోవచ్చు. చేసిన పనుల ఆధారంగా ఓట్లు అడగొచ్చు. కానీ మా తండ్రిగారిని అవమానించడం సరికాదు" అని అతిషి ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తన జీవితమంతా ఒక టీచర్‌గా పనిచేశారని, పేద, మధ్యతరగతికి చెందిన వేలాది మంది పిల్లలకు పాఠాలు చెప్పారని, ఇప్పుడు ఆయన వయస్సు 80 సంవత్సరాలని తెలిపారు.

## ప్రజల పక్షాన కొట్లాడితే

# అక్రమ కేసులా?



- రేవంత్ మాట నిలబెట్టుకోలేక.. ప్రతిపక్ష నాయకులపై కుట్రలు
- కేటీఆర్‌పై కక్షపూరిత కేసులు
- కేసీఆర్ సైనికులం.. భయపడం
- రైతు భరోసా 15 వేలు ఇవ్వాలి
- జైనూర్ ఘటనలో నష్టపోయిన అందరికీ న్యాయం చేయాలి
- శైలజ కుటుంబానికి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలి
- ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల పర్యటనలో కల్వకుంట్ల కవిత
- బాధిత కుటుంబాలకు2 లక్షల చొప్పున సాయం

మేం కేసీఆర్ సైనికులం. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. ప్రజల పక్షాన, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తూనే ఉంటాం.

-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

## జార్ఖండ్‌లో మహిళలకు 2,500




- అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో అమల్లోకి పథకం
- 'మాయీ సమ్మాన్' పేరిట 56 లక్షల మందికి నగదు బదిలీ
- తెలంగాణలో 13 నెలలైనా పత్తాలేని 'మహాలక్ష్మి పథకం'
- రేవంత్‌రెడ్డి షేమ్.. షేమ్ : మాజీ మంత్రి హరీశ్‌రావు

రాంచీ, జనవరి 6: జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని హేమంత్ సొరేన్ సర్కార్ నెలరోజుల్లోనే నిలబెట్టుకుంది. మహిళలకు నగదు సాయం కింద నెలకు రూ.2,500 అందజేసే 'మాయీ సమ్మాన్ యోజన' పథకాన్ని సొరేన్ సర్కార్ సోమవారం ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులైన 56.61 లక్షల మంది మహిళల బ్యాంక్ ఖాతాల్లోకి రూ.1,415 కోట్లను బదిలీ చేసింది. 2024 నవంబర్ 28న ఏర్పడ్డ సొరెన్ సర్కార్, నెలరోజుల్లో పథకాన్ని అమలుజేసేందుకు (డిసెంబర్ 28న) ఏర్పాట్లు చేసింది. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూయటంతో 'మాయీ సమ్మాన్' జనవరి 6కి వాయిదా పడింది.

# రైతు భరోసా బాకీ 3,000 కోట్లు

- ఉమ్మడి జిల్లా రైతులకు సర్కారు టోకరా
- గత యాసంగిలో రూ.650 కోట్లు
- వానకాలం రూ.1950 కోట్లు
- ప్రస్తుత యాసంగిలో రూ.390 కోట్లు
- ఎకరాకు రూ.7,500 ఇవ్వని ఫలితంగా రైతుకు నష్టం
- ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న రైతాంగం
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్లెక్కిన రైతులు



వరంగల్ రైతు డిక్లరేషన్, ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ఏడాదికి రూ.15వేల రైతుభరోసా హామీని తుంగలో తొక్కడం వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి రాగానే యాసంగి రైతు భరోసాను రూ.7,500 ఇస్తానని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన విషయం తెలిసిందే. కానీ అధికారంలోకి వచ్చాక మాట తప్పడంతో నాటి నుంచి రైతులు పెట్టుబడి సాయం కోల్పోతూనే ఉన్నారు. గత యాసంగిలో రూ.7,500 చొప్పున కాకుండా కేసీఆర్ సర్కారు మాదిరిగానే రూ.5వేలతో సరిపెట్టారు. ఆ తర్వాత వానకాలం సీజన్‌లో మొత్తానికే ఎగనామం పెట్టారు. ప్రస్తుత యాసంగిలో రైతుభరోసాను రూ.6వేల ఇస్తామని నింపాదిగా ప్రకటించారు. ఇలా మొత్తం మూడు సీజన్లలో కలిపి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం పరిశీలిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతాంగానికి రేవంత్‌రెడ్డి సర్కారు దాదాపు రూ.3వేల కోట్లు బాకీ పడినెట్లైంది. కాంగ్రెస్ ప్రభుత్వ మోసంపై రైతులు మండిపడుతున్నారు. సోమవారం ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల రోడ్లపైకి వచ్చి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేసీఆర్ సర్కార్ హయాంలో చివరిసారిగా 2023 వానకాలంలో రైతుబంధు అమలు చేశారు. అది వరుసగా 11వ సీజన్ పంట పెట్టుబడి సాయం అవడం విశేషం.

# సహకరించండి

"మనదేశం ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికాభివృద్ధి సాధించాలన్న మీ లక్ష్యంలో భాగస్వామి అయ్యేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. ఇందుకోసం తెలంగాణ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరించండి" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి.. ప్రధాని నరేంద్రమోదీతో అన్నారు. ఏపీలోని బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ వరకు ప్రత్యేక రైల్వేలైను, ప్రత్యేక గ్రీన్‌ఫీల్డ్ హైవే అత్యంత కీలకమని, ఈ రెండింటినీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్‌రోడ్డుతో పాటు రీజినల్ రింగ్ రైల్‌కు సహకరించాలన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు సంబంధించి కేంద్రానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామని, ఈ ప్రాజెక్టుకు సంపూర్ణ సహకారం కావాలని అన్నారు. సోమవారం చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న చర్లపల్లి టెర్మినల్‌ను పూర్తిచేసి ప్రారంభించినందుకు రాష్ట్ర ప్రజల తరఫున ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

"తెలంగాణలో పోర్టు లేదు. ఏపీలోని బందరు పోర్టు మాకు దగ్గర్లో ఉంది. అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక గ్రీన్‌ఫీల్డ్ హైవేతోపాటు ప్రత్యేక రైల్వేలైన్ అందుబాటులోకి వస్తే రవాణా సులభతరమవుతుంది. ఇక్కడ డ్రైపోర్టు కూడా ఏర్పాటు చేస్తే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి దోహదపడుతుంది. హైదరాబాద్ నుంచే 35 శాతం బల్క్ డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతోంది. దీంతోపాటు ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి కూడా తెలంగాణలో పుష్కలంగా అవకాశాలున్నాయి. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియా కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి. సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేయండి. మరోవైపు 370 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు లో భాగంగా 170 కిలోమీటర్లకు సంబంధించి టెండర్లు పిలిచారు. దీంతోపాటు రీజినల్ రింగ్ రైల్ కూడా అవసరం. రెండోదశ మెట్రో ప్రతిపాదనలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయు. వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్‌నూ మంజూరు చేయండి" అని రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీని కోరారు.

**ఆర్థిక ప్రగతికి రైల్వేల అభివృద్ధి కీలకం..**

దేశ ఆర్థిక ప్రగతికి రైల్వేల అభివృద్ధి కీలకమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుండడం అభినందనీయమన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో రైల్వేరంగం వినూత్న అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ.. భారతీయ రైల్వేలో ఇది చరిత్రాత్మకమైన రోజు అన్నారు. తెలంగాణలో గడచిన పదేళ్లలో 346 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించినట్లు, 40 ఆర్వోబీలు పూర్తి చేసినట్లు తెలిపారు. రూ.430 కోట్లతో చర్లపల్లి టర్మినల్‌కు అత్యాధునిక సౌకర్యాలు కల్పించామన్నారు. దేశవ్యాప్తంగా 1400 రైల్వేస్టేషన్లను అప్‌గ్రేడ్ చేసినట్లు చెప్పారు. కాగా, అభివృద్ధిలో చర్లపల్లి టెర్మినల్ ట్రయల్ మాత్రమేనని, అసలు పండుగ ముందుందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రూ.750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇక రాష్ట్రంలో జాతీయ రహదారులకు కేంద్రం ఇప్పటివరకు రూ.లక్షా 20 వేల కోట్లు ఖర్చు చేయగా, మరో రూ.80 వేల కోట్లు ఖర్చు చేయబోతోందని చెప్పారు. వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కొమురవెల్లి రైల్వేస్టేషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వివరించారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎసకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఇక రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.26 వేల కోట్లు వెచ్చించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా పనిచేస్తేనే అభివృద్ధి సా?ధ్యమవుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం రాబోయే రోజుల్లోనూ కొనసాగాలన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్‌ను వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా గుర్తించిన ప్రధాని మోదీ.. రైల్వే ప్రాజెక్టులకు పుష్కలంగా ని?ధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఒడిసా గవర్నర్ కంభంపాటి హరిబాబు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, తెలంగాణ ఐటీ మంత్రి డి.శ్రీధర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జార్ఖండ్‌లో మహిళలకు 2,500

ఇక మన దగ్గర తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రతినెలా 'మహిళలకు రూ.2,500' ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలును అటకెక్కించింది. 100 రోజుల్లో వాగ్దానాన్ని నిలబెట్టుకుంటామని చెప్పిన కాంగ్రెస్.. 13 నెలలైనా పథకం ఊసెత్తటం లేదు. కాగా, జార?ండ్‌లో మహిళలకు రూ.2,500 పథకాన్ని ప్రారంభిస్తూ, తాము ఎన్నికల నినాదాలకు మాత్రమే పరిమితం కాలేదని సీఎం హేమంత్ సొరేన్ అన్నారు. ఎన్నికల కోసం మోసపూరిత వాగ్దానాలు చేయలేదని అన్నారు.

**జారఖండ్ ప్రభుత్వాన్ని చూసి నేర్చుకో: హరీశ్‌రావు**

జార?ండ్‌లోని జేఎంఎం ప్రభుత్వాన్ని చూసి కాంగ్రెస్ సర్కార్ బుద్ధి తెచ్చుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు హితవు పలికారు. మహాలక్ష్మి పథకం ఎందుకు అమలు చేయడం లేదని సోమవారం 'ఎక్స్' వేదికగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2024 నవంబర్ 28న ప్రమాణ స్వీకారం చేసిన జార?ండ్ జేఎంఎం ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే మాట నిలబెట్టుకున్నారని అన్నారు. 'మాయీ సమ్మాన్' పథకం కింద నెలకు మహిళలకు రూ.2,500 ఇస్తున్నారని అన్నారు. కానీ 2023 డిసెంబర్ 7న ప్రమాణ స్వీకారం చేసిన 125 ఏళ్ల పార్టీకి చెందిన తెలంగాణ సీఎం ఎందుకు మాట తప్పారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 13 నెలలైనా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పిన మొట్టమొదటి పథకాన్నే ఎందుకు పక్కకు పెట్టారు? అని నిలదీశారు. కాంగ్రెస్ సర్కార్, సీఎం రేవంత్‌కి ఇది షేమ్ అంటూ ట్వీట్ చేశారు.

## ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన సీఎం

ఆయన నిజంగానే అస్వస్థతతో ఉన్నారని, ఎవరో ఒకరి సాయం లేకుండా నడవలేకపోతున్నారని చెప్పారు. ఎలక్షన్ల కోసమని తన తండ్రిపై ఆయన (బిధూరి) బురద చల్లుతారా? ఒక వృద్ధుడిపై నిందలు వేస్తారా? ఈ దేశ రాజకీయాలు ఇంతలా దిగజారిపోతాయని తాను ఎన్నడూ అనుకోలేదని అతిషి తెలిపారు.

**బిధూరి ఏమన్నారు?**

అతిషి ఇంటిపేరు 'మార్లేనా' అని.. 'సింగ్'గా పేరు మార్చుకున్నారని రోహిణిలో జరిగిన బీజేపీ పరివర్తన ర్యాలీలో బిధూరి అన్నారు. కల్కాజీ సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన అతిషి కొద్ది కాలం క్రితమే తన ఇంటిపేరును వదులుకున్నారని చెప్పారు. కల్కాజీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రమేష్ బిధూరి పోటీ చేస్తున్నారు.

## లోయలో పడిన బస్సు

వీరంతా మావెలిక్కర వాసులను చెప్పారు. పర్వత ప్రాంతంలో మలుపు తిరిగే క్రమంలో బస్సు బ్రేకులు ఫెయిల్ అయి.. అదుపు తప్పి 70 అడుగుల లోతు ఉన్న భారీ లోయలోకి పడిపోయిందన్నారు. స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ సంస్థకు చెందిన సిబ్బంది సహాయంతో.. సహాయక చర్యలు చేపట్టామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ ప్రమాదానికి గురైన బస్సు కేరళ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు అని వారు పేర్కొన్నారు.

## రైతు భరోసా బాకీ 3,000 కోట్లు

ఆ సమయంలో ఉమ్మడి జిల్లాలో సుమారు 26 లక్షల ఎకరాలకు సంబంధించిన 11 లక్షల మంది రైతులకు రూ.1,250 కోట్లను అందించారు. అదే ఏడాది ఎన్నికల సమయంలోనూ యాసంగి రైతుబంధు అమలుకు కేసీఆర్ ప్రభుత్వం సిద్ధం కాగా, కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారు. ఆ సీజన్‌లో సైతం 1,300 కోట్ల రూపాయల పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. కానీ కల్లబొల్లి, మోసపూరిత వాగ్ధానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

రైతులంతా ఎన్నికల్లో చెప్పినట్లుగా రూ.7,500 పెట్టుబడి సాయంగా అందుతుందని ఆశ పడ్డారు. కానీ వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుక మడత వేయడంతో ఆశలు అడియాశలయ్యాయి. దాంతో ఆ సీజన్‌లో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగానే ఎకరాకు రూ.5వేలు మాత్రమే ఇచ్చారు. అందులోనూ కొందరికి ఎగ్గొట్టారు. వానకాలం సీజన్ నుంచి అందరికీ ఇస్తామని చెప్పి అప్పటివరకు తప్పించుకోగలిగారు. వానకాలం సీజన్ మొదలైన నాటి నుంచి కొత్త డ్రామాలు మొదలుపెట్టి సబ్ కమిటీ ఏర్పాటు, అభిప్రాయ సేకరణ వంటి సాకులతో సీజన్ అంతా కాలయాపన చేశారు. ఇంతలో యాసంగి సీజన్ రానే వచ్చింది. వానకాలం సీజన్ రైతుభరోసా గురించి వదిలేసి యాసంగికి ఇస్తామంటూ కొత్త పల్లవి మొదలుపెట్టారు. దీన్ని కూడా సాగదీస్తూ చివరకు రూ.6వేల ఇవ్వగలమని చావు కబురు చల్లగా చెప్పారు. ఇలా మొత్తంగా మూడు సీజన్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎగనామం పెట్టిన రైతుభరోసా విలువ ఉమ్మడి జిల్లాలో రూ.3వేల కోట్లుగా ఉండడం గమనార్హం.

**గతయాసంగిలో రూ.650 కోట్లు**

గత ఏడాది యాసంగిలో ఎకరాకు రూ.7,500 రూపాయల చొప్పున ఇచ్చి ఉంటే ఉమ్మడి జిల్లా రైతులకు రూ.1,950 కోట్ల పంట పెట్టుబడి సాయంగా అందాల్సి ఉంది. కానీ కేసీఆర్ సర్కార్ మాదిరిగానే రూ.5వేల చొప్పున ఇవ్వడంతో రూ.1,300 కోట్లకు అటూఇటూగానే రైతులకు అందింది. దాంతో ఒక్కో ఎకరం మీద రైతులు రూ.2500 నష్టపోయారు. ఇలా ఉమ్మడి జిల్లా రైతులందరికీ కలిపి సుమారుగా రూ.650 కోట్లను ప్రభుత్వం ఎగనామం పెట్టినట్లు స్పష్టమవుతున్నది. జరిగిన జరిగింది అనుకుంటే గత వానకాలంలో రైతుభరోసా ఊసే ఎత్తలేదు. పెద్దరైతులకు, ఉద్యోగులకు, ఐటీ చెల్లింపుదారులకు, పెన్షనర్లకు పెట్టుబడి సాయం అక్కర లేదంటూ%%. భూమి విస్తీర్ణానికి పరిమితి విధిస్తామంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రుల సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సబ్ కమిటీ అభిప్రాయాల సేకరణ పేరుతో కొన్ని జిల్లాల్లో పర్యటించింది. ఇలా వివిధ రకాలుగా కాలయాపన చేస్తూ వచ్చారు. తీరా వానాకాలం సీజన్ ముగింపునకు వచ్చే సరికి రైతుభరోసాపై చేతులెత్తేశారు.

**ఈ యాసంగిలో రూ.400 కోట్ల కోత**

ఈ నెల 26 నుంచి యాసంగి రైతుభరోసాను అమలు చేస్తామని శనివారం నాటి క్యాబినేట్‌లో నిర్ణయం చేశారు. కాగా, ముందు చెప్పినట్లు రూ.7,500 కాకుండా ఎకరాకు 6వేల రూపాయలే ఇస్తామని ప్రకటించారు. దాంతో ఒక్కో ఎకరంపై రైతులు రూ.1,500 రూపాయల పెట్టుబడి సాయాన్ని కోల్పోవాల్సి వస్తున్నది. దీని వల్ల ఉమ్మడి జిల్లా రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయంలో సుమారు రూ.400 కోట్లకు కోతపడినెట్లైంది. సాగు యోగ్యం కాని భూముల ఎరివేత పేరుతో మరింత కుదించేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇలా ఎంత వీలైత అంత కోత పెట్టేందుకు ప్రభుత్వం చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తుండడంపై రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. రేవంత్ సర్కారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్దఎత్తున రోడ్లపైకి వస్తున్నారు. సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఆందోళనకు దిగారు. ఎకరాకు ఏడాదికి రూ.15వేల పెట్టుబడి సాయం ఇవ్వకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**వానకాలంలో రూ.1,950 కోట్లు**

గత వానకాలం సీజన్‌లో కేసీఆర్ సర్కారు నాటి లెక్కల ప్రకారం చూస్తే ఉమ్మడి జిల్లాలోని 26లక్షల ఎకరాలకు గానూ 11 లక్షల మంది రైతులకు రైతుభరోసా అందాలి. కాంగ్రెస్ చెప్పిన ప్రకారంగా ఒక్కో సీజన్‌కు రూ.7,500 చొప్పున లెక్కేస్తే ఉమ్మడి జిల్లా రైతులకు సుమారుగా రూ.1,950 కోట్లు పెట్టుబడి సాయంగా దక్కాలి. కానీ ఆ సీజన్‌లో రైతుభరోసాకు మొత్తానికే ఎగనామం పెట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 వానకాలం నుంచి రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టి నిరాటంకంగా అమలు చేస్తూ వచ్చారు. వరుసగా 11 సీజన్లలో సాగుతో సంబంధం లేకుండా పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న ప్రతి రైతు ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేశారు. ఇలా మొత్తం ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతుల ఖాతాల్లో రూ.11,700 కోట్లు రైతుబంధు డబ్బులు పడ్డాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే మొత్తం పథకాన్నే నిలిపివేసి రైతులకు మొండి చేయి చూపింది.

## ప్రశాంత్ కిషోర్‌కు బేషరతు బెయిల్

దీంతో ఆయనకు కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. అయితే ఆ తర్వాత రెండు గంటల వ్యవధిలో ఆయనకు బేషరతుగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

అనంతరం ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ, జైలులో తనను ఉంచేందుకు పోలీసుల వద్ద ఎలాంటి డాక్యుమెంట్లు లేవని, దీనిని పరిగణనలోకి తీసుకుని కోర్టు తనకు ఎలాంటి షరతులు లేకుండా బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. "2 గంటల క్రితం పోలీసులు నన్ను జైలుకు తీసుకువెళ్లారు. కోర్టు నా డిమాండ్‌ను అంగీకరించి బేషరతుగా బెయిల్ మంజూరు చేసింది. ప్రజాబలానికి మించిన బలం ఏదీ లేదు. ప్రజల కోసం మేము చేసిన పోరాటం ఫలితమే ఈ పరిణామం" అని అన్నారు.

**నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు**

దీనికి ముందు, గాంధీమైదాన్‌లో సోమవారం ఉదయం నాటకీయ పరిణామాల మధ్య ప్రశాంత్ కిషోర్‌ను పాట్నా పోలీసులు అరెస్టు చేశారు. ఆంక్షలున్న ప్రదేశంలో ప్రదర్శనలకు అనుమతి లేనందునే కిషోర్‌ను, ఆయన మద్దతుదారులను దీక్షా స్థలి నుంచి తరలించినట్లు పోలీసులు తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ పరీక్షలు రద్దు చేయాలనే డిమాండ్‌పై జనవరి 2 నుంచి జన్ కిషోర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. కిషోర్ దీక్షా శిబిరం నుంచి తొలగించేటప్పుడు ఆయనపై చేయి చేసుకున్నారని, కొట్టారని ఆయన మద్దతుదారులు చేసిన ఆరోపణను జిల్లా మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ సింగ్ తోసిపుచ్చారు. భద్రతా సిబ్బంది ఆయనపై చేయి చేసుకోలేదని, ఆయనను అరెస్టు చేయకుండా అడ్డుపడిన మద్దతుదారులను నిరసన స్థలి నుంచి ఖాళీ చేయించారని చెప్పారు. ఈ సందర్భంగా 43 మంది మద్దతుదారులను అరెస్టు చేసి మూడు ట్రాక్టర్లతో సహా 15 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. బీపీఎస్సీ పరీక్షల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు ముందుందని, ఎవరైనా తమ వాదనలు వినిపించాలనుకుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని అన్నారు.

## సీబీఐ 'భారత్‌పోల్' పోర్టల్‌తో ఇక నేరస్థుల ఆటకట్టు

ఇందుకోసం 'భారత్‌పోల్?' అనే పోర్టల్‌ను సీబీఐ రూపొందించింది. దీన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మంగళవారంనాడు ప్రారంభించనున్నారు.

నేరస్థులపై సకాలంలో ఉక్కుపాదం మోపడం, వారిని ట్రాక్ చేసి పట్టుకోవడం, నేరాలకు కళ్లెం వేయడం 'భారత్‌పోల్' లక్ష్యం. సాధారణ ప్రక్రియలో భారతదేశంలో, విదేశాలలో తలదాచుకున్న నేరస్థులను అరెస్టు చేయడానికి, సమాచారాన్ని పొందడానికి రాష్ట్ర పోలీసులు, దర్యాప్తు సంస్థలు ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాల్సి ఉంటుంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుగా సీబీఐని సంప్రదించాలి. దీని తర్వాత సీబీఐ ఇంటర్‌పోల్‌ను సంప్రదించి అవసరమైన నోటీసులు జారీ చేస్తుంది. ఈ మొత్తం ప్రక్రియ సంక్లిష్టంగా ఉండటమే కాకుండా చాలా సమయం పడుతుంది. 'భారత్‌పోల్'తో ఈ సమస్య సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని సీబీఐ అధికారి ఒకరు తెలిపారు.

తాజా టెక్నాలజీతో రాష్ట్రాలు, దర్యాప్తు సంస్థలు నేరుగా భారత్‌పోల్‌తో కనెక్ట్ అవుతాయి. నేరస్థుడి సమాచారం లేదా స్థానాన్ని నిర్ధారించాల్సి వచ్చినప్పుడు పోలీసులు భారత్‌పోల్ ద్వారా నేరుగా ఇంటర్‌పోల్‌కు అభ్యర్థనను పంపుతారు. ఇంటర్‌పోల్ ఆ అభ్యర్థనను అంగీకరిస్తే, సంబంధిత నేరస్థుడికి వ్యతిరేకంగా రెడ్ నోటీసు, డిఫ్యూజన్ నోటీసు, ఇతర రకాల నోటీసులు జారీ అవుతాయి. ఇంటర్‌పోల్‌తో కమ్యూనికేషన్‌ను సులభతరం చేయడం, వేగవంతం చేయడం భారత్‌పోల్ ఉద్దేశమని సీబీఐ అధికారులు తెలిపారు.

### ప్రజల పక్షాన కొట్లాడితే

# అక్రమ కేసులా?

కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, బహుజనులు, దళితులు, గిరిజనులు, ఆదివాసీ వర్గాలన్నింటికీ అన్యాయం జరుగుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎవరైనా గొంతెత్తి బాధితుల పక్షాన మాట్లాడితే, ప్రజల పక్షాన ప్రశ్నిస్తే రేవంత్‌రెడ్డి సర్కార్ అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నదని మండిపడ్డారు. కేటీఆర్‌పై రకరకాల కేసులు పెట్టి, ఏసీబీ పేరుతో కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చినమాట నిలబెట్టుకోలేక ప్రతిపక్ష పార్టీ నాయకులపై కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నదని, కేటీఆర్‌పై కేసులు అందులో భాగమేనని చెప్పారు.

**జైనూర్ ఘటనలో సర్కార్‌ది మొద్దునిద్ర**

తెలంగాణలో కేసీఆర్ అద్భుతమైన గురుకులాలు ఏర్పాటుచేశారని వాటిని సక్కగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని కవిత పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ఆడబిడ్డలకు కల్పించిన రక్షణలను ప్రభుత్వం కొనసాగించాల్సి ఉన్నదని, కానీ, దానికి విరుద్ధంగా ఆసిఫాబాద్‌లో రెండు ఘటనలు జరిగాయని ఆవేదన వ్యక్తంచేశారు. జైనూర్‌లో మహిళపై దాడి చేసి, లైంగికదాడికి యత్నం జరిగితే.. ప్రభుత్వ పెద్దలు ఎవరూ బాధ్యతగా నిలబడి, ప్రజలకు ధైర్యం చెప్పేందుకు ప్రయత్నించలేదని మండిపడ్డారు. ఆ కారణంగానే హింస చెలరేగి పెద్ద ఎత్తున విధ్వంసం జరిగిందని చెప్పారు. ఈ ఘటనలో అన్ని వర్గాల ప్రజల దుకాణాలు పాడైపోయాయని, ఆస్తినష్టం జరిగిన ఏ ఒక్కరికీ ప్రభుత్వం నుంచి రూపాయి రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మొద్దునిద్ర ఎందుకు పోతున్నదని ప్రశ్నించారు. జైనూర్ ఘటనలో నష్టపోయిన అన్ని వర్గాలవారికి తమ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. షాపులు కాలిపోయిన అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**శైలజ కుటుంబానికి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి**

వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థిని శైలజ చనిపోయినా ప్రభుత్వం పట్టించుకోలేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. శైలజ హైదరాబాద్ నిమ్స్‌లో ఉన్నప్పుడు తాను వెళ్లి పరామర్శించానని, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విషాహారం తిని చనిపోయిన పిల్లలకు రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో బాధితురాలికి రూ.2లక్షలు ఇస్తామని తామే ప్రకటించామని వివరించారు. తాము అక్కడ ప్రకటించగానే ఆగమేఘాల మీద శైలజ ఇంటికి వచ్చి రూ.రెండు లక్షలు ఇస్తామని, ఆమె తండ్రికి కాంట్రాక్ట్ ఉద్యోగం ఇస్తామని చెప్పారని తెలిపారు. కానీ, ఇప్పటివరకు ఆయనకు కాగితం కూడా ఇవ్వలేదని చెప్పారు. శైలజతోపాటు రాష్ట్రంలో 55 మంది పిల్లలు చనిపోతే వారికి న్యాయం చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని మండిపడ్డారు. రేవంత్ పాలనలో ఉద్యోగులందరూ ఇబ్బందులు పడుతున్నారని, సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు సమ్మె చేస్తుంటే కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. చాయ్ తాగినంత సమయంలో రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డికి.. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి సమయం దొరక్కపోవడం, మనసు రాకపోవడం దారుణమని మండిపడ్డారు. కేజీబీవీల్లోని ఉపాధ్యాయులు, సర్వశిక్షా అభియాన్ ఉపాధ్యాయులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

**ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపానికి నివాళులు**

ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అక్కడినుంచి నార్నూర్ క్రాస్ రోడ్డు మీదుగా జైనూర్ మండలం దేవుగూడ గ్రామానికి వెళ్లారు. జైనూర్ ఘటనలో బాధితురాలైన ఆదివాసీ మహిళ మెస్రం నీలాబాయి కుటుంబాన్ని పరామర్శించారు. పూరిగుడిసెలోకి వెళ్లి మరీ ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యం అందుతున్న తీరు, ప్రభుత్వ సహాయ సహకారాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబానికి రూ.రెండు లక్షల చెక్కును అందజేశారు. అక్కడినుంచి ప్రమాదంలో గాయపడి నాలుగేండ్లుగా ఇబ్బందులు పడుతున్న జామ్ని మాజీ ఎంపీటీసీ, తెలంగాణ ఉద్యమకారుడు లట్‌పటే మాధవ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం కెరిమెరి మీదుగా వాంకిడి మండలం దాబా గ్రామానికి బయల్దేరి వెళ్లారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విషాహారం తిని మృతిచెందిన శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తుండగా వాంకిడి సమీపంలో కవిత కాన్వాయ్‌ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. శైలజ చదువుకున్న ఆశ్రమ పాఠశాల ముందు నుంచి కాన్వాయ్ వెళ్లడానికి అనుమతి నిరాకరించిన పోలీసులు, వేరే మార్గంలో ఆమెను దాబా గ్రామానికి తీసుకెళ్లారు. శైలజ కుటుంబసభ్యులను పరామర్శించిన కవిత రూ.2 లక్షల చెక్కును ఆర్థిక సాయంగా అందజేశారు. పరామర్శకు వెళ్లిన సమయమంలో శైలజ తల్లి కవితను హత్తుకొని బోరున విలపించారు.

**బైక్ ర్యాలీలు.. ఘన స్వాగతాలు..**

ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ కవిత పర్యటన సందర్భంగా అడుగడునా బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. నర్నూర్‌క్రాస్ రోడ్‌చ జైనూర్, కెరిమెరి, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో అద్భుతమైన రీతిలో స్వాగతం పలికారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకోగానే పూలవర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, అనిల్‌జాదవ్, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, ఆదిలాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్, టీబీజీకేఎస్ నాయకుడు మిర్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**టీబీజీకేఎస్‌కు పూర్వ వైభవం**

సింగరేణిలో టీబీజీకేఎస్‌కు పూర్వవైభవం వస్తుందని ఎమ్మెల్సీ కవిత ధీమా వ్యక్తంచేశారు. ఆసిఫాబాద్ పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి గోలేటిలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో కవిత మాట్లాడుతూ.. తెలంగాణ అంటేనే సింగరేణి అని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ కారుణ్య నియామకాలను పునరుద్ధరించారని చెప్పారు. ప్రైవేటీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం ఎంత ఒత్తిడి తెచ్చినా ఒప్పుకోలేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేసిందో, సింగరేణి కార్మికులను అధికార పార్టీ కార్మిక సంఘాలు అంతకంటే ఎక్కువగా మోసం చేశాయని ఎద్దేవా చేశారు. బోనస్ విషయంలో 50% కోత పెట్టి కార్మికుల పొట్ట కొట్టినా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నోరుమెదపడం లేదని దుయ్యబట్టారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ. 12 వేలకు తగ్గించింది. రైతులకు రూ.15 వేలు ఇవ్వాల్సిందే. రూ.12 వేలు ఇచ్చి చేతులుదులుపుకుంటామంటే చూస్తూ ఊరుకోం.-ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

# సంపాదకీయం

## మరోరూపంలో మూడు చట్టాలు

రైతుల ఆందోళనకు తలొగ్గి గతంలో వెనక్కి తీసుకున్న మూడు సాగు చట్టాల్లోని అంశాలకు వేరే ముసుగులు తగిలించి తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎత్తులు వేస్తున్నదా? అప్పట్లో వాటి రద్దు సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఇప్పుడు పోరాడుతున్న రైతులు ఇదే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కోసం పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు వద్ద రైతులు పది నెలలుగా ఆందోళన చేస్తుంటే వారితో చర్చలకు ముందుకు రాకపోగా, ఇప్పుడు రద్దు చేసిన సాగు చట్టాలకు మించిన భయంకరమైన యంత్రాంగాన్ని మరో రూపంలో తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నది. 'కాలగర్భంలో కలిసిపోయాయను కున్న మూడు నల్ల చట్టాలు మళ్లీ నెత్తిన పడతాయన్న భయం రైతులను వెంటా డుతున్నది. అందుకు తగ్గట్టుగానే 'అగ్రికల్చర్ మార్కెటింగ్' (ఎన్‌పీఎఫ్ఏఎం)పై కేంద్రం జాతీయ విధాన ముసాయిదా రూపొందించడం రైతుల ఆందోళనకు గురిచేస్తున్నది. 2021లో రద్దుచేసిన మూడు సాగు చట్టాలను దొడ్డి దారిన తీసుకొచ్చేందుకే ఈ ప్రయత్నమని, వాటి తో పోలిస్తే ఇది మరింత ప్రమాదకరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'కిసాన్ ఆందోళన్-2.0' పేరుతో 9 నెలలుగా కొనసాగుతున్న పోరాటంలో కిసాన్ యూనియన్ సిద్దూపూర్ రాష్ట్ర అధ్యక్షుడైన జగ్జీత్‌సింగ్ డల్లేవాల్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. హర్యానా-పంజాబ్ సరిహద్దులోని ఖనౌరీలో నవంబర్ 26న ఆయన ఆమరణ దీక్ష చేపట్టి రైతు ఉద్యమాన్ని మలుపుతిప్పారు. దీని తర్వాత రైతు ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం పెరిగింది. డల్లేవాల్ దీక్షను భగ్నం చేయడం, రైతుల ఒత్తిడితో తిరిగి విడుదల చేయడం వివాదాస్పదమైంది. సుప్రీం ఆదేశాలతోనే డల్లేవాల్ దీక్షను భగ్నం చేశామని పోలీసులు అంటుంటే.. తామెన్నడూ అలా ఆదేశించలేదని సర్వోన్నత న్యాయస్థానం చెప్తున్నది. ఇక, పంట ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ (ఏపీఎంసీ) మార్కెట్లను రద్దు చేయడంతోపాటు కాంట్రాక్ట్ సాగును ప్రోత్సహిస్తూ నిరుడు నవంబర్ 25న ముసాయిదా విధానాన్ని కేంద్రం విడుదల చేసింది. గతంలో తీసుకొచ్చిన మూడు సాగుచట్టాల్లో ఇది కూడా ఒకటి కావడంతోనే అప్పట్లో రైతులు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పుడు మళ్లీ దీనిని దొడ్డిదారిన తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతుండటంపై మరోమారు పిడికిలెత్తారు. గత హామీల అమలు కోసం పోరాడుతుంటే అది పట్టని కేంద్రం ఇప్పుడు సాగు మొత్తాన్ని ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లే ఆలోచన చేస్తుండటం రైతులను విస్మయానికి గురిచేస్తున్నది. దీనికితోడు పంజాబ్‌లో ఏంపీఎంసీ మార్కెట్ల విధానాన్ని సమూలంగా మార్చాలని చూస్తుండటంతో రైతులు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. అంతేకాదు, ముసాయిదా పాలసీపై స్పందించేందుకు రాష్ట్రాలకు కేంద్రం రెండువారాల సమయం మాత్రమే ఇవ్వడం వెనుక ఉన్న ఉద్దేశం కూడా ఇదేనని అంటున్నారు. కాబట్టి పంజాబ్ వెంటనే దీనికి వ్యతిరేకంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని, అన్ని రాష్ట్రాలు ఇదే వైఖరి అవలంబించాలని రైతు సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన అగ్రికల్చర్ మార్కెటింగ్ ముసాయిదా పాలసీలో ప్రైవేటు హోల్‌సేల్ మార్కెట్లను ఏర్పాటు చేయడం, ప్రాసెసర్లు, ఎగుమతిదారు లు, వ్యవస్థీకృత రిటేలర్లు, బల్క్ బయ్యర్లను నేరుగా హోల్‌సేల్ కొనుగోలుకు అనుమతించడం వంటివి రైతుల ఆగ్రహానికి కారణమవుతున్నాయి. ముఖ్యంగా కాంట్రాక్ట్ సాగుపై ప్రభుత్వం పట్టుబట్టడం విమర్శలకు గురవుతున్నది. ఇది అమల్లోకి వస్తే తమ పొలంలో తామే కూలీలుగా మారిపోతామన్న భయం వారిలో వ్యక్తమవుతున్నది. మరోవైపు, దీనిపై రైతుల ఆందోళన అవసరం లేద ని, వారి మేలుకోసమే దీన్ని తీసుకొస్తున్నట్టు కేంద్రం చెప్తున్నది. ప్రైవేటు మార్కెట్ల మధ్య పోటీ పెరిగితే రైతుల మేలుకే దోహదం చేస్తుందని, వారి నికర ఆదాయాన్ని పెంచాలన్నదే తమ యోచన అని కేంద్రం వాదిస్తున్నది. ఎన్‌పీఎఫ్ఏఎం నిస్సందేహంగా రద్దు చేసిన వ్యవసాయ చట్టాలకు 'బ్యాక్ డోర్ ఎంట్రీ' ఇస్తుందని ఎస్‌కేఎం నేత రాజేవా ల్ చెప్తున్నారు. కొత్త ముసాయిదా విధానంతో ప్రైవేటు వ్యాపారులకు గిడ్డంగులు నిర్మించుకునేందుకు అనుమతి లభిస్తుందని, కాబట్టి ఇది ఆమోదయోగ్యం కాదం టున్నారు. ఏది ఏమైనా ఈ పాలసీని వ్యతిరేకించి తీరుతామని రైతులు భీష్మించుక్కూర్చున్నారు. రైతు సంఘాలను మరోమారు ఏక తాటిపైకి తెచ్చి దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని, ఇందుకోసం ఎంతవరకైనా కొట్లాడతామని ఆ సంఘం నేతలు హెచ్చరిస్తున్నారు.

# మళ్లీ పంజా విసురుతున్న వలసవాదం

తెలంగాణ ఏర్పడిన తొలి ఏండ్లలో రాసుకున్న మాటలను మళ్లీ ఇవాళ గుర్తుచేయాల్సిన అవసరం ఏర్పడింది. 'ఇవాళ తెలంగాణను రెండు రకాల ప్రతీప శక్తులు చుట్టు ముట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రజల బతుకులు ఒక తెరపైకి వస్తున్న ఈ సమయంలో ఓ దిక్కు వలసవాద శక్తులు మారు రూపాల్లో తెలంగాణలోకి చొరబడే ప్రయత్నం చేస్తున్నాయి. మరో దిక్కు తెలంగాణ సమాజంలో శతాబ్దాల తరబడి పాతుకుపోయిన మత సామరస్యం, సమ్మిళిత సహజీవన సంస్కృతిని విచ్ఛిన్నం చేస్తూ మత తత్వాన్ని సమాజంలో ప్రోది చేసేందుకు జాతీయ మతతత్వ శక్తులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ మతపరమైన విభజన ఆధారంగా అధికారంలోకి రావాలనేది ఆ శక్తుల లక్ష్యం. ఈ రెండు రకాల ప్రతీప శక్తుల నుంచి తెలంగాణను కాపాడుకోవాల్సిన ఒక చారిత్రక సందర్భం మళ్లీ ప్రజల ముందు సాక్షాత్కరించింది. ఈ నేపథ్యంలో మన అప్రమత్తతే మనలను రక్షిస్తుంది. లేకుంటే తెలంగాణ 60 ఏండ్ల పాటు ఉమ్మడి రాష్ట్రంలో అరిగోస పడిన అనుభవాలను మరొక్కసారి మననం చేసుకోవాల్సి ఉన్నది' అని గతంలో రాశాను. ఇటీవలి కాలంలో.. అంటే తెలంగాణలో కేసీఆర్ ఓడిపోయి ఏపీలో చంద్రబాబు రెండవ సారి అధికారంలోకి వచ్చినాక జరిగిన కొన్ని సంఘటనలను విశ్లేషించినప్పుడు వలసవాదం మళ్లీ పంజా విసురుతున్నట్టు అర్థం అవుతున్నది. చరిత్రలో మనం ధోఖా తిన్న, మోసపోయిన అనుభవాలను ప్రస్తావించుకొని వర్తమానంలోకి వద్దాం. పచ్చని తెలంగాణ రాష్ట్రాన్ని చూసి ఓర్వలేని వలసవాద శక్తులు కేంద్రంలోని మతతత్వ శక్తుల అండతో తెలంగాణ ప్రగతిని అడ్డుకోవడానికి దూకుడును పెంచాయి. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు గమనిస్తే%ొా% తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో 20 దాకా ప్రశ్నలు టీడీపీ, ఆంధ్ర కాంట్రాక్టర్లపై వచ్చినట్టు పత్రికల్లో విస్తృతంగా వార్తలు వచ్చాయి. వాటిపై సోషల్ మీడియాలోనూ విస్తృతంగా చర్చ జరిగింది. ఇదెట్లా సాధ్యమైంది? తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పదేండ్ల పాటు రాని ఇటువంటి ప్రశ్నలు ఆంధ్రాలో చంద్రబాబు అధికారంలోకి రాగానే ఎందుకు వచ్చినట్టు? తెలంగాణ అధికార వ్యవస్థల్లో చంద్రబాబు దళారీలు చొరబడితేనే ఇది సాధ్యమవుతుంది.

చరిత్రలో నిర్లక్ష్యం ఫలితాలు: గతంలో మనం అప్రమత్తంగా లేకపోవడం వల్ల అరవై ఏండ్లుగా ఎంతటి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక నష్టాలను చవి చూడవలసి వచ్చిందో ఆ చరిత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం అవసరం. 1956లో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను విలీనం చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు బిల్లును రూపొందించినప్పుడు బిల్లులో రాష్ట్రం పేరును 'ఆంధ్రా- తెలంగాణ'గా ఖరారు చేశారు. బిల్లును పార్లమెంట్ సెలెక్ట్ కమిటీకి పంపితే ఆ కమిటీ కూడా అదే పేరును ఆమోదించింది. బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం పొందే సమయంలో ఆంధ్ర లాబీయిస్టులు ఒక సవరణను ప్రతిపాదించారు. రాష్ట్రం పేరులోంచి 'తెలంగాణ' పదాన్ని తొలగించి ఆంధ్ర పక్కన 'ప్రదేశ్' అన్న హిందీ పదాన్ని చేర్చి రాష్ట్రం పేరును 'ఆంధ్రప్రదేశ్'గా మార్చారు. ఆ సవరణతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందింది.

ఈ సవరణ ప్రతిపాదిస్తున్న సమయంలో తెలంగాణ లోక్‌సభ సభ్యులు బహుశా నిద్రపోతున్నారో! మరి సభలో లేరో! కొత్త రాష్ట్రం 'ఆంధ్ర-తెలంగాణ' పేరుతో కాక 'ఆంధ్రప్రదేశ్' పేరుతో ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పుట్టుకతోనే తెలంగాణకు ద్రోహం తలపెట్టింది. తెలంగాణ అస్తిత్వానికి పాతర వేసింది. తెలంగాణ పదం ఎప్పటికైనా తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను రాజేస్తుందని వారికి తెలుసు. తెలంగాణ అస్తిత్వాన్ని శాశ్వతంగా ఖతం చేయడానికే ఆ సవరణ తీసుకవచ్చి తెలంగాణ పదాన్ని తొలగింపచేశారు. ఆ తర్వాత పెద్ద మనుషుల ఒప్పందాన్ని, ఆరు సూత్రాల పథకాన్ని ఎట్లా ఉల్లంఘించారో మనందరికీ తెలిసిన చరిత్రనే.రాష్ట్రపతి ఉత్తర్వుల్లో సేవింగ్స్ పేరా 14: 1973లో జై ఆంధ్ర ఉద్యమాన్ని చల్లార్చేందుకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆరు సూత్రాల పథకాన్ని ప్రతిపాదించారు. ఈ పథకాన్ని తెలంగాణ నాయకత్వం ఎటువంటి విశ్లేషణ లేకుండా గుడ్డిగా అంగీకరించింది. హైదరాబాద్ రాజ్య ప్రజలు పోరాడి సాధించుకున్న 'ముల్కి రూల్స్' రద్దు, పెద్ద మనుషుల ఒప్పందంలో ఒక ప్రధాన అంశంగా ఉండిన తెలంగాణ 'రీజినల్ కమిటీ' రద్దు కూడా ఆరు సూత్రాల పథకంలో ఉన్నాయి. ఉద్యోగాల్లో స్థానికులకు రిజర్వేషన్లు కల్పించి అన్ని ప్రాంతాలకు సమ న్యాయాన్ని కల్పించడానికి ఉద్దేశించినదే మూడవ సూత్రం. అందులో భాగంగానే రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 371-డీని రాజ్యాంగంలో చేర్చారు. ఉద్యోగాల కల్పనలో అన్ని ప్రాంతాలకు సమన్యాయం కల్పించడానికి ఒక ఉత్తర్వును జారీ చేయడానికి రాష్ట్రపతికి 371-డీ ఆర్టికల్ ద్వారా అధికారం సంక్రమించింది. అట్లా సం క్రమించిన అధికారంతో 1975



అక్టోబర్ 18న రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడినాయి. ఆ ఉత్తర్వుల్లోని అంశాలను తెలంగాణ ఉద్యోగ సంఘ నాయకులు గాని, తెలంగాణ రాజకీయ నాయకులు గాని ఎవరూ చదివి ఉండరు. చదివినా, అందులోని కుట్రపూరితమైన పేరాలను పసిగట్టి ఉండరు. పసిగట్టినా, ఏమీ మాట్లాడలేక మిన్నకుండిపోయి ఉంటారు. రాష్ట్రపతి ఉత్తర్వులలో 'పేరా 14' అనే మినహాయింపుల క్లాజ్ (సేవింగ్స్ క్లాజ్) ఉన్నది. ఈ పేరా తెలంగాణకు ఎంతటి ఆర్థిక, సామాజిక నష్టాన్ని కలగజేసిందో అంచనా కట్టలేం. ఈ మినహాయింపుల పేరా కారణంగా సచివాలయంలో, శాఖాధిపతుల కార్యాలయాల్లో, రాష్ట్రస్థాయి కార్యాలయాల్లో, ప్రభుత్వరంగ సంస్థల్లో స్థానిక రిజర్వేషన్లు ఉండవు. కాబట్టి, ఈ కార్యాలయాల్లో సీమాంధ్రులు దర్జాగా, రాజ మార్గంలో దిగబడిపోయారు. చట్టబద్ధంగానే హైదరాబాద్‌లో ప్రభుత్వ ఉద్యోగాలన్నీ సీమాంధ్రుల వశమయ్యాయి. ఆర్టికల్ 371-డీ చెప్పిన అన్ని ప్రాంతాలకు సమన్యాయం ఇక్కడ భూస్థాపితమైంది. ఏపీ రాష్ట్ర అధికార కేంద్రమైన సచివాలయంలో తెలంగాణకు నామ మాత్రమైన ప్రాతినిధ్యమే దొరికింది. ప్రభుత్వ విధానాలు, బడ్జెట్ కేటాయింపులు, భూ కేటాయింపులు, పర్మిషన్లు, పోస్టింగులు, ఇతరత్రా ప్రభుత్వ నిర్ణయాలు జరిగే సచివాలయంలోని కీలక పోస్టుల్లో ప్రాతినిధ్యం లేనందు వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదాకా వివక్షకు లోనై అన్ని రంగాల్లో తీవ్రంగా నష్టపోయింది. మనం అప్రమత్తంగా లేకపోవడం వల్ల తెలంగాణ ఆర్థికంగా, సామాజికంగా, అభివృద్ధి పరంగా తీవ్రంగా నష్టపోయింది.

వలసవాదం పొంచి ఉన్న పులి లాంటిది: 2014, ఫిబ్రవరిలో పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పాస్ చేస్తున్న సమయంలో తెలంగాణ సమాజం, రాజకీయ నాయకత్వం చూపించిన అప్రమత్తతే, జాగరూకత ఇప్పుడు కూడా అవసరమే. తెలంగాణ ప్రజలు సదా అప్రమత్తంగా ఉండవలసిందే. ఇప్పుడు వలసవాదం రూపం మార్చుకొని, నినాదం మార్చుకొని తెలంగాణలోకి చొరబడేందుకు ప్రయత్నిస్తున్నది. అప్రమత్తతనే మనకు రక్ష. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఊహించినట్టుగానే మొదటి నాలుగేండ్లు చంద్రబాబు పాలన తెలంగాణతో ఘర్షణ వైఖరితోనే కొనసాగింది. తన దళారీ వర్గంతో ఇక్కడ తన ఆధిపత్య రాజకీయాలను నడపాలని కలగన్నాడు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలు చేశారు. అయితే, తెలంగాణ ప్రజలు ఈ ఆంధ్రా వలసవాద పార్టీలను తెలంగాణ పొలిమేరలు దాటించారు. తెలంగాణ ఉద్యమంతో వారి దళారీ వర్గాలు బలహీనపడ్డాయి. బలహీనపడ్డాయే తప్ప పూర్తిగా అంతం కాలేదు. వలసాధిపత్యం అదను కోసం వేచిచూసే పులి లాంటిది. ఈసారి రూపం మారింది. నినాదం మారింది. 'రాజన్న రాజ్యం' అంటూ తెలంగాణ ప్రజలను మత్సరించే ప్రయత్నంలో భాగంగా ఒక దుక్నం తెరిచి గొంతు చించుకుంటూ కొంతకాలం రాష్ట్రమంతా తిరిగారు.

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాగు నీటి ప్రాజెక్టులను నిర్మించుకుంటూ, తెలంగాణకు అనాది ఆధారాలుగా ఉన్న చెరువులను బాగు చేసుకుంటూ, తెలంగాణ వాగుల మీద చెక్‌డ్యాంలు నిర్మించుకుంటూ, కృష్ణా, గోదావరి జలాల్లో తన వాటాను సంపూర్ణంగా వినియోగించుకుంటూ దశాబ్దాల నీటి గోసను తీర్చుకుంటున్న తరుణంలో రాజన్న రాజ్యం నినాదం పేరుతో ఆంధ్రా వలసవాదం తెలంగాణ రాజకీయరంగం మీదికి చొరబడే ప్రయత్నాలు చేసి భంగపడింది. తెలంగాణ ప్రజలు స్పందించకపోయేసరికి తోక ముడిచి తెలంగాణలో దుక్నం ఎత్తేసి ఆంధ్రాలో ఉన్న మరో పాత దుక్నంలో కలిసిపోయింది. ఆంధ్రాలో చంద్రబాబు రెండవ సారి అధికారంలోకి రావడంతో తెలంగాణలో బలహీనపడిన వలసవాద శక్తులు జాతీయ మతతత్వ శక్తులతో మిలాఖతై తెలంగాణలో చొరబడాలని, తెలంగాణను ఆగం చేయాలని ప్రయత్నిస్తున్నాయి. దూకుడు పెంచిన వలసవాద శక్తులు: పదేండ్ల కేసీఆర్ పాలనాకాలంలో హైదరాబాద్ విశ్వ నగరంగా ఎదుగుతున్న దిశలో పయనించింది. అమెజాన్, ఆపిల్, ఫేస్‌బుక్, గూగుల్, ఉబర్, సేల్స్‌ఫోర్స్ లాంటి పెద్ద పెద్ద ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో తమ ఇంటర్నేషనల్ క్యాంపస్‌లు నిర్మించుకున్నాయి. దీనివల్ల లక్షల మంది యువకులకు ఐటీరంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. హైదరాబాద్ నగరం అప్రతిహతంగా అభివృద్ధి దారిలో పరుగెడుతున్న దశ. రాష్ట్రంలో కాళేశ్వరం, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా తదితర ప్రాజెక్టుల నుంచి సరఫరా అవుతున్న నీటితో, పచ్చని పంటలతో, ఎండకాలంలో కూడా మత్తళ్లు దుంకుతున్న చెరువులు, చెక్‌డ్యాంలు నీటితో కళకళలాడుతుండేవి. ఉమ్మడి రాష్ట్రం కరువు జిల్లాగా, వలసల జిల్లాగా దేశంలో పేరు పొందిన పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా నీటి గోస నుంచి బయటపడింది. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాలు, చెరువుల ద్వారా దాదాపు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందినందున మహబూబ్‌నగర్ జిల్లా కరువు నుంచి దూరమైంది. జిల్లా నుంచి వలసలు బందయ్యాయి. వ్యవసాయం పుంజుకోవడంతో ఆ జిల్లాకే పొరుగు రాష్ట్రాల నుంచి ప్రజలు ఉపాధి కోసం వస్తున్నారు. చెరువుల్లో ఏడాది పొడుగూతా నీరు నిండుగా ఉండటం, వాగులపై చెక్‌డ్యాంల నిర్మాణం కావడం వల్ల రాష్ట్రంలో భూగర్భ జలాలు అనూహ్యంగా పైకి లేచాయి. బోర్ల కింద వ్యవసాయం పుంజుకున్నది. ఒకవైపు రైతు సంక్షేమ పథకాలు, మరోవైపు పుష్కలంగా రెండు పంటలకు సాగునీరు అందడంతో రైతన్నకు వ్యవసాయంపై భరోసా పెరిగింది.

కేసీఆర్ నేతృత్వంలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా తెలంగాణ ఎదగడానికి రైతాంగం శ్రమపడింది. వ్యవసాయం ద్వారా అత్యధికంగా ఆదాయం పొందే రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయి. అన్ని మానవాభివృద్ధి సూచికల్లో తెలంగాణ అగ్రగామి రాష్ట్రంగా నిలబడింది.

ఇవన్నీ నిజమని ఎవరో కాదు ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాలు స్పష్టంచేశాయి. ఇదిలా ఉంటే కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న పాలమూరు రంగారెడ్డి, వార్ధా, సవరించిన కాళేశ్వరం డీపీఆర్‌లను కేంద్రం వెనక్కి పంపినట్టు పత్రికల్లో వార్తలు వచ్చాయి. సీతమ్మసాగర్, సమ్మక్కసాగర్ ప్రాజెక్టుల డీపీఆర్‌లకు అనుమతుల ప్రక్రియ ఆగిపోయింది. ఆంధ్రలో అధికార మార్పిడి జరిగిన కొద్ది నెలల్లోనే ఈ డీపీఆర్‌లు వెనక్కి వచ్చాయంటే చంద్రబాబు ప్రభుత్వం ఢిల్లీలో వేసిన ఎత్తుల వల్లనే అని అర్థమవుతున్నది. పాలమూరు ప్రాజెక్టుకు 90 టీఎంసీల నికర జలాలు కేటాయించిన తర్వాతనే గత ప్రభుత్వం డీపీఆర్‌ను కేంద్ర జల సంఘానికి, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖకు పంపింది. పర్యావరణ మంత్రిత్వ శాఖ సలహా మండలి (ఈఏసీ) కూడా ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి జారీ చేయమని మంత్రిత్వ శాఖకు సిఫారసు చేసింది. ఏడాది గడిచిన తర్వాత ఈఏసీ సిఫారసు ఉన్న ప్రాజెక్టు డీపీఆర్‌ను పర్యావరణ అనుమతి ఇవ్వకుండానే కేంద్రం వెనక్కి పంపించిందంటే చంద్రబాబు ఒత్తిడి ఏ మేరకు ఉన్నదో అర్థమవుతున్నది. ఆయన గతంలో అధికారంలో ఉన్నప్పుడు పాలమూరు ప్రాజెక్టుపై కేంద్రానికి షికాయతులు చేస్తూ పదుల సంఖ్యలో లేఖలు రాసిన సంగతి మరచిపోరాదు. ఆంధ్రా రైతులతో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేయించి ప్రాజెక్టు పురోగతిని అడ్డుకున్నాడు. ఇప్పుడు గోదావరి బనకచర్ల (పోతిరెడ్డిపాడు తూము కింద ఉన్న హెడ్ రెగ్యులేటర్ కాంప్లెక్స్) లింకు ప్రాజెక్టును సుమారు రూ.80 వేల కోట్ల కేంద్ర నిధులతో పూర్తిచేయాలని సంకల్పించాడు. 300 టీఎంసీల గోదావరి నీటిని తరలించే ఈ ప్రాజెక్టు వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పౌర సమాజం మదింపు చేయాల్సి ఉన్నది. హైదరాబాద్‌లో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం పెట్టడానికి రాష్ట్ర సర్కారు సహకరిస్తుందట. ఎందుకు? తెలంగాణలో ఇప్పటికే ఊరూరా ఏర్పాటై ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలు తక్కువైనాయా? తెలుగు జాతి పేరు చెప్పి మళ్లీ తెలంగాణను వలసవాదానికి బలి చేయడానికా? బలహీనపడిన వలసవాద దళారీ శక్తులు తిరిగి తెలంగాణలో తలెత్తుకోవడానికా? తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఏర్పాటైన హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో వీక్షణం స్టాల్ మీద ఎప్పుడో ముద్రణ అయిన ఒక పుస్తకాన్ని అమ్ముతున్నందుకు మతతత్వ వాదుల దాడి జరిగిన సంగతి విస్తృతంగా చర్చకు వస్తున్నది. ఆ ఘటన అనంతరం వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడుతూనే ఉన్నారు. వేణుగోపాల్ చేసిన నేరమేమిటి? కాలానికి కాపలా కాయాలి: పొలిమేరలు దాటిన వలసవాదం జాతీయ మతతత్వ శక్తుల అండతో తిరిగి మరో రూపంలో తెలంగాణలో చొరబడానికి దూకుడు పెంచింది. తెలంగాణ ప్రజానీకం అప్రమత్తంగా ఉండకపోతే బలహీనపడిన వలసవాద దళారీవర్గాలు బలం పుంజుకుంటాయి. తెలంగాణను వలసవాద శక్తులతో మిలాఖత్ అవుతున్న మతతత్వ శక్తుల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తెలంగాణ ప్రజానీకం మీదనే ఉన్నది. కవి, రచయిత పరవస్తు లోకేశ్వర్ ఉద్యమ సమయంలో అన్నట్టు 'ఇప్పుడు కూడా కనురెప్పలు కత్తిరించుకొని కాలానికి కాపలా కాయాలి'.

# కౌలు రైతులకు, భూ నిర్వాసితులకు 2011,2013 చట్టాలను వెంటనే అమలు చేయాలి.

**-భూమి సమస్యలను పరిష్కరించాలి.**

**-రైతు భరోసాకు పరిమితి విధించాలి.**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 13 నెలలు అవుతున్నది. జనవరి 4వ తేదీన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఇచ్చిన హామీల అమలులో మొదటిది కౌలు రైతులను గుర్తించకుండా దాటవేసింది. రైతు కూలీలకు కుటుంబానికి సంవత్సరానికి 12 వేలు ఇస్తామని చెప్పి ఆరు నెలలకు 6వేల చొప్పున ఇస్తామన్నది.రైతు భరోసాను సీజన్ కు7500 ఇస్తామని చెప్పి దానిని 6000 కుదించింది, ఇదే కాకుండా రైతు భరోసాను సాగు చేస్తున్న భూములన్నింటికీ పరిమితి లేకుండా ఇస్తామంటుంది. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పింది. రాష్ట్రంలో వివిధ కంపెనీలు,%===% ల పేరిట చిన్న, సన్నకారు రైతుల భూములను వేలాది ఎకరాలను గుంజుకొని వారిని భూ నిర్వాసితులను చేసింది. ప్రభుత్వం కుట్రపూరితంగా అర,కొర గా భూమి ఉన్న రైతులను భూమిలేని నిరుపేదలగా మారుస్తున్నది. మరోవైపు సాగు చేస్తున్న భూములన్నిటికి రైతు భరోసా పేరుమీద వందల



జక్కుల వెంకటయ్య
తెలంగాణ రైతాంగ సమితి
రాష్ట్ర అధ్యక్షులు

ఎకరాలు ఉన్నవారికి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నది. రెండు లక్షల రుణమాఫీ, నేటికీ కూడా పూర్తిగా అమలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే మీ ప్రభుత్వాలు తెచ్చిన చట్టాలు, భూ నిర్వాసితులకు 2013 చట్టాన్ని,కౌలు రైతుల గుర్తింపు 2011 చట్టాన్ని వెంటనే అమలు చేయాలి.

రాష్ట్రంలో భూ సమస్యల వల్ల ప్రజల్లో ఘర్షణలు పెరిగి హత్యలు చేసుకునేదాకా వెళ్ళింది. తెలంగాణలో 18 లక్షల ఎకరాల పైగా భూ సమస్యలు ఉన్నాయి వీటిని వెంటనే పరిష్కరించాలి. తెలంగాణలో రైతు భరోసా ఇవ్వడానికి గరిష్ట భూపరిమితి విధించాలి. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కొరకు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక నిర్ణయాలను చేస్తున్నందుకు వాటికి నిరసనగా రైతులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం

తెలంగాణ సేన

మంగళవారం,07, జనవరి, 2025

# అవినీతి అధికారి పై చర్యలు తీసుకోవాలి



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :**
మినీ వాటర్ ప్లాంట్ యజమానులను వేధింపులకు గురిచేసి సీజ్ చేస్తామనే నెపంతోటి ఒక్కొక్కరి దగ్గర లక్ష రూపాయల డిమాండ్ చేసి అంత కట్టలేమని వాళ్లు చెప్పడం తోటి చలాన్ల పేరుతోటి ఒక్కొక్కరి దగ్గర 20,000 మొత్తం మూడు లక్షల రూపాయల ను వసూలు చేసి రసీదులు కూడా ఇవ్వకుండా మోసం చేసిన ఆర్ఐ విజయ్ నాయక్ మీద, అతని బినామీ అనుచరుడు ఫిరోజ్ మీద విజయ్ నాయక్ చెబితే డబ్బులు వసూలు చేసిన ఫిరోజ్ మీద వెంటనే విచారించిన పిదప చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాటర్ ప్లాంట్ యజమానుల డబ్బులు వెంటనే తిరిగి ఇప్పించాలని లేదా రసీదులన్న ఇప్పించాలని కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేయడం జరిగింది. డిసెంబర్ 28వ తారీఖున అతనిపై చర్యలు తీసుకోవాలని ఖైరతాబాద్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా పెట్టి వినతి పత్రం ఇచ్చి నా కూడా కేవలం డిప్యూటేషన్ పై అతనిని పంపించారని చట్ట ప్రకారంగా విచారించనేలేదని అవినీతి అధికారి మీద చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు టి సాయి శేషగిరిరావు జాకటి స్వామీలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర చారి ప్రభు బీరప్ప సురేష్ మద్దిశెట్టి రాజు నరేష్ సోహైల్ నిజాం ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వి మార్ట్ వారి 4 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు



సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఏర్పాటుచేసిన విమార్ట్ షోరూం వినియోగదారుల మన్నన పొందుతూ మంచి గుర్తింపు పొందింది సోమవారం విమార్ట్ యాజమాన్యం వారు మాట్లాడుతూ వినియోగదారుల మన్నన పొందే విధంగా నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు హోల్సేల్ రిటైల్ అమ్ముతూ అందరి ఆదరణతో 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం రోజు 4 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వినియోగదారులకు సంక్రాంతి ఆఫర్స్ నిత్యవసర సరుకులపై మంచి డిస్కౌంట్ ఉన్నాయని ఈ అవకాశాన్ని గజ్వేల్ మరియు చుట్టూ ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి హోమ్ మినిస్టర్ చోటు కల్పించాలి: దుబ్బాక నవీన్

**నారాయణపురం, తెలంగాణ సేన న్యూస్**



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి హోమ్ మినిస్టర్ చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుబ్బాక నవీన్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలోని సోమవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణంలో రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డి గారికి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగల సత్తా గల నాయకుడు అంటే రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. గతంలో ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, అనుభవం ఉన్న గొప్ప నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని దుబ్బాక నవీన్ కోరారు.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై జనవరి 11న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియం లో జరిగే మేధావుల సంఘీభావ సదస్సు ను జయప్రదం చేయండి.

**- ఆర్ట్స్ కాలేజీ ముందు కరపత్రం విడుదల చేసిన ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు**

**ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ సేన న్యూస్ :**
తరతరాల అణచివేత, అసమానత, అంటరానితనం కింద మగ్గిన యావత్ దళితులకు రాజ్యాంగఫలలల్లో సమాన పంపిణీ జరగలేదు. తెలుగు నేలపై ప్రధానంగా మాదిగలకు జరిగిన అన్యాయం వివరించలేనిది. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాల అనంతరం, అన్ని రాజకీయ పార్టీల వాగ్దానంతో , అనేక కమిటీల రిపోర్టుల అనుకూలత అనంతరం సుప్రీంకోర్టు కూడా ఇటీవల వర్గీకరణ పై సమ్మతం ఇస్తూ తీర్పునిచ్చింది. ఈ క్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా, ఠాగూర్ ఆడిటోరియం కేంద్రంగా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభను నిర్వహించనున్నది. జనవరి 11, 2025 ఉదయం 10 గంటలకు ఓ యు ఠాగూర్ ఆడిటోరియంలో ప్రొఫెసర్ చింతకింది కాశీం అధ్యక్షతన జరిగే ఈ సభకు మేధావులు, పత్రిక ఎడిటర్లు, ప్రజా సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, పరిశోధక విద్యార్థులు తదితరులు



పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధిత కరపత్రాన్ని ఆర్ట్స్ కాలేజీ ముందు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సమస్త ప్రజానిక మద్దతును కోరుతూ, న్యాయబద్ధ డిమాండ్ అమలుకై జరిగే ఈ మహత్కార్యములో పార్టీలు, కుల, వర్గ, ప్రాంతీయతలకు అతీతంగా అందరూ పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ ఇందిర, డాక్టర్ దుబ్బ రంజిత్, డాక్టర్ మహేందర్ యాదవ్, డాక్టర్ యుగంధర్, నరేష్ మాదిగ, డాక్టర్ సుధాకర్ మాదిగ, పురుషోత్త మాదిగ, డాక్టర్ ఎర్రం నాగేందర్, తాళ్ల అజయ్, శివ, చిరంజీవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ.



**-రైతుల రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే**
**-ముఖ్యమంత్రి చిత్రపటానికి పలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకుడు.**
**-డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్.**

**మహబూబాద్ రూరల్ చిన్నగూడూరు మండలం తెలంగాణ సేన జనవరి 6**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పంటపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం. సోమవారం డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ఆదేశాల మేరకు చిన్న గూడూరు మండల కేంద్రంలోని దాశరధి సెంటర్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైతు భరోసా వేసిన సందర్భంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గునిగంటి కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రాష్ట్ర రైతులకు మేలు జరుగుతుందని ఇచ్చిన ఆరు గ్యారెంటీలో భాగంగా ఈరోజు రైతు భరోసా ఇవ్వడం సంతోషమని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ నేతృతంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు సుధ గాని నగేష్, పట్ల కిరణ్, సీనియర్ నాయకులు బిక్కు, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మార్కెట్ కమిటీ మెంబర్ ఆవుల బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదాం, యూత్ అధ్యక్షులు దాసరి రాజు ముదిరాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్, చిన్నగూడూరు గ్రామ అధ్యక్షులు భత్యం రమేష్, మహిళా సెల్ అధ్యక్షులు శోభ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జంపాల శ్రీనివాస్, చాట్ల రామచంద్రు, మధ్యల రమేష్, నాయకులు దాచారి శ్రీను, రాములు, సీనియర్ నాయకులు గంగరబోయిన శ్రీను, నిరంజన్, పులి వెంకన్న, ఉపేందర్, మోహన్, వెంకన్న, కొండ యాకన్న, రవి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవలో ముందు వరుసలో శ్రీ భ్రమరాంబికా సేవా సమితి

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :**
శ్రీ భ్రమరాంబికా సేవా సమితి 8 సంవత్సరముల క్రితం స్థాపించి నేడు దాదాపు 15000 మంది సేవకులతో రెండు తెలుగు రాష్ట్రములతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, అయోధ్యలలోని ప్రముఖ దేవాలయములందు సాధారణ సేవలు, హుండీ లెక్కింపు సేవలు దేవాలయ శుభ్రత సేవాకార్యక్రమాలు, భజన,కోలాటం నామ సంకీర్తన చేయుచూ అందరి మన్ననలు పొందుచున్నది. అనునిత్యం రెండు తెలుగు రాష్ట్రాలలో అన్ని ప్రముఖ దేవాలయాలలో భక్తులకు ఉపయోగపడే విధంగా సేవలు చేస్తున్నారు. సమితి యొక్క సేవలకు సంతసించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల కరుణా కటాక్షములతో శ్రీశైలక్షేత్రమునందు సమితి వారు చేయు వివిధ ధార్మిక కార్యక్రమాలకు తోడు శ్రీశైలం వచ్చు భక్తుల వసతి నిమిత్తం గదులు, హాల్స్ మరియు అన్న ప్రసాద వితరణ చేయుటకై భవన నిర్మాణము కొరకు శ్రీశైల దేవస్థానం వారు స్థలం కేటాయించినారు. త్వరలో ఈ కార్యక్రమం రూపకల్పన జరుగుతుంది. భువనగిరిలో కోటి గోవింద నామ గళార్చన సేవ ఘనంగా జరిగింది. స్వర్ణగిరి దేవస్థానం అంతా సింధూరవర్ణం హరిత వర్ణాల సేవకురాళ్ళతో శోభిల్లింది. చాలా దూర ప్రాంతాల



నుండి కూడా సేవకులు వచ్చి ఈ సేవలో పాల్గొన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఓం నమో వేంకటేశాయ స్వర్ణగిరి దేవస్థానం వారి ఆధ్వర్యంలో 2,000 మందిచే కోటి గోవిందనామగళార్చన కార్యక్రమం శ్రీ భ్రమరాంబికా సేవా సమితి మరియు శ్రీ గోవిందనామ ప్రచారసంఘం వారిచే సంయుక్తంగా కార్యక్రమంను ఫౌండర్ ప్రెసిడెంట్ శ్రీ భ్రమరాంబికా సేవా సమితి ఫౌండర్ ప్రెసిడెంట్ ఎం వి ఎస్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-నిబంధనలు అతిక్రమించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.**
**-డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు ఏర్పాటు.**
**-ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్**

**ములుగు జిల్లా ప్రతినిధి : తెలంగాణ సేన న్యూస్**
ఏటూరునాగారం : రోడ్డు భద్రత నియమాలు పాటించాలి. ఎవరూ కూడా నిబంధనలు అతిక్రమించి అతివేగంగా ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తూ మద్యం సేవించి రాంగ్ రూట్లో వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్. ఏటూరు నాగారం ఎస్పీ శివం ఉపాధ్యాయ. ఆదేశాల మేరకు. సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు సోమవారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లు. టాటా ఏసీ డ్రైవర్లు. డీసీఎం డ్రైవర్లు. ట్రాక్టర్ డ్రైవర్లకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ. రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకుండా మాదకద్రవ్యాలకు మద్యం కు బానిసై ప్రమాదకరంగా



అతివేగంగా రాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదంలో చాలామంది మృత్యువాత పడుతున్నట్లు గుర్తు చేశారు. భద్రత నియమాలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు గురి అయితే తమ కుటుంబాలు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు ఎలిమెంట్ ధరించడం ముఖ్యమని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించకుండా ఎవరైనా వివరించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ఐ, పోలీస్ సిబ్బంది తలలు పాల్గొన్నారు.

# శాస్త్రీయమైన పద్ధతి ప్రకారం వర్గీకరణ చేసి..

**-30 ఏళ్ల దళిత పంచాయతీకి ముగింపు పలకాలి**
**- జస్టిస్ శామిమ్ అకతర్ ను కోరిన ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, బైరి వెంకటేష్**




**హైదరాబాద్,తెలంగాణ సేన న్యూస్:**
30 ఏళ్లుగా దళితుల మధ్య చిచ్చు రగిల్చిన వర్గీకరణ పంచాయతీని జిల్లా యూనిట్ గా 10% రిజర్వేషన్స్ ఇప్పటి వరకు లబ్ది పొందని 59 దళిత కులాలకు 5% రిజర్వేషన్స్ మధ్యతరగతి వారికీ విభజించి ఎస్సీల ఉమ్మడి వర్గీకరించి రాజ్యాంగం అధికరణ 371-డి ప్రకారం చట్టం చేయాలని డి జాక్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్, 57 ఎంబి ఎస్సి కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం, మొచి మాలమహానాడు అధ్యక్షులు రమేష్ ఎస్సీ ఉప వర్గీకరణ ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ శామీమ్ అకతర్ కు సోమవారం బూర్గుల రామకృష్ణ రావు భవన్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వర్గీకరణతో దళితుల బతుకులు పూర్తిగా మారవు అని సమగ్రంగా దళితుల అధివృద్ధి కోసం 13 ముఖ్యమైన అంశాలు మా విజ్ఞప్తి లో పొందుపరిచామని, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి తక్షణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దావాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ సోమవారం 190 రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో దాదాపు నాలుగు సంవత్సరాలుగా ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందజేయడం జరుగుతుందని ఈరోజు నుండి వచ్చే 15 రోజులు వరకు నేతి శ్రీనివాస్ సౌజన్యంతో అల్పాహారం అందజేయడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్ పరమేశ్వర చారి, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ ఉదయ్ భాస్కర్, లయన్ దొంతుల సత్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు

# శ్రీవరి సాగు తో రైతులకు సిరుల పంట: శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం ముట్రాజ్ పల్లి లో సోమవారం రైతు శ్రీరామ్ రామస్వామి పొలం లో శ్రీవరి సాగు పద్ధతిలో వరి నాట్లు వేస్తున్నారు,ఈ సందర్భంగా బేయర్ కంపని ఆర్గనైజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రీవరి సాగు పద్ధతి లో బేయర్ కంపనీ వారి వరి విత్తనాలు సాగుతో రైతులకు మంచి లబాల పంట పండుతుంది అని అన్నారు గత 18 సంవత్సరాలుగా బేయర్ కంపనీ వారి విత్తనాలు సాగు చేస్తూ రైతులు లాభాలు గడిస్తున్నారని అన్నారు, బేయర్ కంపనీ వరి విత్తనాలు సాగుతో ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం వస్తుందని పాత పద్ధతిలోనే వరి సాగు ఉంటుందని వరి నాట్లు శ్రీవరి సాగు పద్ధతి లో ఆడ, మగ వరి నారు నాటల్సి ఉంటుందని అన్నారు ఉంటుందని రైతులు, శ్రీవరి సాగుతూ లాభాలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో బేయర్ కంపనీ సూపర్ వైజర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా తో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం



నర్సంపేట డివిజన్ ప్రతినిధి తెలంగాణ సేన

రైతు భరోసా పై మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వచ్చింది

. నేడు రైతులను మోసం చేస్తూ రైతుల ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీ నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రచేస్తుంది

. రైతు భరోసాను ఎకరాకు 7500 సంవత్సరానికి 1500 0 చొప్పున ఇస్తామని చెప్పి నేడు 12000 ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే

. రైతు లను, రైతు కూలీలను, కౌలు రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చి తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు తిరగబడతారు

.బోనస్ చెల్లిస్తామని చెప్పి పూర్తిగా చెల్లింపులు చేయలేదు

.రైతులకు రుణమాఫీ పూర్తిగా చేస్తామని చెప్పి మోసం చేసింది రైతులకు పూర్తిగా రుణ మాఫీ కాలేదు

. ఇట్లా అన్ని రకాలుగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరినీ ప్రజల్లో ఎండ గడుతం

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు,క్లస్టర్ బాధ్యులు, యూత్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కార్యదర్శి, పట్టణకమిటీ బాధ్యులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు...

# ఏకలవ్య గురుకుల పాఠశాలకు సొంతభవనం కేటాయించాలి.

**-మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములు అగ్రకులాల చేతిలో బందీగా ఉన్న, పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం.**

**-జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనపరుచుకొని, ఏకలవ్య గురుకుల పాఠశాలను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ని కోరిన ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాద్ జిల్లా కమిటీ.**

మహబూబాబాద్ జనవరి 06 (తెలంగాణ సేన ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని ఓ ప్రైవేటు పాఠశాలలో నడుస్తున్న ఈకలవ్య గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని నిర్మించాలని, సోమవారం ప్రజావాణిలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ ని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్ మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాలుగా ఓ ప్రైవేటు పాఠశాలలో ఏకలవ్య గురుకుల పాఠశాల నడుస్తున్నదని, జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టీ కులాలకు సంబంధించిన ప్రభుత్వ భూములు వేలాది ఎకరాలు ఉన్న, ఆ యొక్క స్థలాలలో గురుకులాలను గాని, ప్రభుత్వ కార్యాలయాలు గాని నిర్మించకపోవడం విడ్డూరమని అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములు అగ్రకులాల చేతిలో బందీ అయి ఉన్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు,



జిల్లా కలెక్టర్ స్పందించి ఎవరైతే కబ్జాకు పాల్పడుతున్నారో విచారణ చేపట్టి, అగ్రకులాల చేతిలో ఆక్రమణకు గురై ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని, ఏకలవ్య గురుకుల పాఠశాల, పీజీ కాలేజ్, తదితర ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాద్ పట్టణ అధ్యక్షుడు మూడ్ రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (61) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. పింఛన్ల కొరకు-03, భూ సమస్యల-20, ఇందిరమ్మ ఇండ్ల కొరకు-11, ఇతర సమస్యలు-27 ఉన్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.



వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో యూనస్, ఇతర శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించాలి

**-రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి....**

**-మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..**

సోమవారం రోజునా మంగపేట మండల రాజుపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ ఇంటి వద్ద గ్రామ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమిక్ష సమావేశంలో భాగంగా మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అఖినేపల్లి మల్లారం నుండి చుంచుపల్లి గ్రామం లోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింతా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలనీ అదేశం అందుకు కానీ మండల టీసీ పరిధి లోని క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్ కు ఆరు నుండి ఎనిమిది మంది వరకు ఇంచార్జి లను నియమించిన మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం ముందుకు తీసుకువెళ్లాలి అందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ సైనికుల్లా పని చేయాలనీ సూచించారు అదే విధంగా ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అదేవిధంగా ములుగులో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లి నూతన మండలంగా ఏర్పాటుచేసి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ గా చేసి ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి ములుగు బస్సు డిపో ఏర్పాటు చేసి ములుగు అభివృద్ధి బాటలో ముందుగా ఉంది రాబోయే రోజుల్లో మరెన్నో అద్భుతాలు జరుగుతాయి కాంగ్రెస్



పార్టీ మరింత ముందుకు తీసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అదే విధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతి ఒక్కరు నడుం బిగించి ఒక్క స్థానం కూడా ఇతర పార్టీలకు ఇవ్వకుండా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ముందుకు వెళ్లాలని సూచించి కాంగ్రెస్ పార్టీ ముందు ముందు మరింత బలోపేతం కోసం నాలుగు టీసీ పరిధిలో టీసీల ప్రకారం క్లస్టర్లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు నాయకులు, యూత్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు సీతక్క కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు....

# సిద్ధబోయిన భూమక్కకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



కొత్తగూడ తెలంగాణ సేన


మహబూబాబాద్ జిల్లా స్థానిక కొత్తగూడ మండలం కొమురం భీమ్ నగర్ కు చెందిన సిద్ధబోయిన భూమక్క అనారోగ్యంతో స్వర్గస్తులైనారు నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్సింగ్ , కాడబోయిన జంపయ్య ఎక్స్ వైస్ ఎంపీపీ, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్, సుంచ హైమావతి మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్, కొత్తగూడ మండల నాయకులు దేశ్య నాయక్ , కాయితోజు ఉపేంద్ర చారి, తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు

# మూడు గ్రామాల ఆధ్వర్యంలో మహేంద్ర యూత్ కమిటీ ఎన్నిక




జన్నారం మండలంలోని కామన్ పెల్లి, దేవునిగూడ, కిష్టాపూర్ గ్రామాల మహేంద్ర యూత్ కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం ఆ మూడు గ్రామాల మహేంద్ర యూత్ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని నియమించుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కోడిజుట్టు నరేష్, అధ్యక్షులుగా ఒడిపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కోరుట్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఒడిపల్లి అంజయ్య, కోశాధికారి గా ఒడిపెల్లి రాజన్న బాపు, ప్రచారకార్యదర్శి గా మదిరే నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. ఎన్నికైన సభ్యులను, మూడు గ్రామాల మహేంద్ర యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన కొత్తూరు చంద్రయ్య ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీ ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000.మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి, సుధాకర్, యాదయ్య, పరంజ్యోతి, లక్ష్మీనారాయణ, శేఖర్, పెంటయ్య, శంకరయ్య, జంగయ్య, రామస్వామి, కృష్ణయ్య, రమేష్, సుల్తాన్, శ్రీరాములు, దశరథ, సత్యం, భగవంతు, ప్రభాకర్, కిరణ్, శ్రీశైలం, వినోద్, సతీష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురం శ్రీ శ్రీ మద్దెలమ్మ (మరుంధతి) దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ శ్రీ మద్దెలమ్మ (మరుంధతి) దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,అనురాధ,దంపతులు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ గుడి నిర్మాణానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సురపెల్లి జనార్ధన్,కార్యదర్శి వంగరి రఘు,కోశాధికారి దోర్నాల బిక్షపతి, సభ్యులు గంజి వేణు,దోర్నాల శ్రీను, సుర పెల్లి శివాజీ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత హెడ్మాస్టర్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతి**



మంచిర్యాల, తెలంగాణ సేన

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు డిసెంబర్ 21న విద్యార్థులకు గణితం నేర్పించే క్రమంలో అయ్యప్ప మాల విద్యార్థికి మోకాలు తగిలినందుకు కక్షపూరితంగా కొంతమంది అయ్యప్ప స్వామి విద్యార్థిని కాలుతో తన్నాడని అయ్యప్ప మాల ముసుగులో 50 మందికి పైగా పాఠశాలకు చొరబడి రాములపైన భౌతిక దాడికి పాల్పడి చొక్కా బనీలు చింపేశారు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన టీచర్ తోనే విద్యార్థి కాళ్లు మొక్కించడం చట్టానికి విరుద్ధంగా ఉందన్నారు ఈ దాడి జరిగి 15 రోజులు గడుస్తున్నా దుండగుల పైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి రాయబారం పంపిస్తూ దాడికి పాల్పడ్డ వారిని చట్టపరమైన శిక్ష విధించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ సంకే రవి తెలంగాణ రైతు (సంఘం %ఖఆఎం%) జిల్లా అధ్యక్షులు దేవి సత్యం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పాయిరాల రాములు రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సమ్మ రాజయ్య తెలంగాణ సింగరేణి ఉద్యోగ సంఘం బెల్లంపల్లి రీజినల్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు


# వేజ్ బోర్డ్ మెంబర్ గా చంద్ర ప్రకాష్ ప్రమాణస్వీకారం



శాయంపేట:(తెలంగాణ గళం)

రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరి బోర్డు మెంబర్ గా మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ సోమవారం హైదరాబాదులో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం చంద్ర ప్రకాష్ ను చేనేత వస్త్రంతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని, వారికి అండగా ఉండాలని చంద్ర ప్రకాష్ ను కోరారు. అలాగే చంద్రప్రకాష్ నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్ శానం కుమారస్వామి, నాయకులు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి రఘుపతి రెడ్డి అబ్బు ప్రకాశ్ రెడ్డి చిందం రవి, వైనాల కుమారస్వామి, కందగట్ల రవి, దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి కట్టయ్య, రాజేందర్, వరదరాజు, మార్కండేయ, వీరన్న, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.బి

# ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్, ఎస్సై



ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తూ ప్రజల మనలను పొందుతున ప్రజా పక్షం దినపత్రిక 2025 క్యాలెండర్ ను వలిగొండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ప్రజాపక్షం వలిగొండ మండల రిపోర్టర్ బొడిగె సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వలిగొండ తహసీల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి, వలిగొండ ఎస్ఐ యుగంధర్ గౌడ్ విచ్చేసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో ప్రజాపక్షం దినపత్రిక విజయవంతంగా ప్రజల గొంతుకును వినిపిస్తుందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ నిరంతరం ప్రజా సమస్యలనూ అధికారుల దృష్టికి తీసుకొస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ , బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి, మత్స్యగిరి దేవస్థానం ధర్మకర్త ఈతాప రాములు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎలిమినేటి సత్యనారాయణ, మత్స్యగిరి దేవస్థానం మాజీ ధర్మకర్త చీకటిమల్ల హరిబాబు, బిఆర్ఎస్ నాయకులు పలుసం రాజు గౌడ్, ఎదురుగట్ల రాములు, కళ్లెం మారయ్య, మల్లేషం, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు.



ఎల్కతుర్తి మండల మాజీ వైస్ ఎంపీపీ కడారి సదానందం తల్లి కడారి రాజమ్మ మృతిచెందగా ఆయనను పీసీసీ సభ్యులు అశోక్ రెడ్డి ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సంతాజి, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి రమణ రెడ్డి రాజేందర్ రాంసిగ్ ప్రభాకర్ మహేందర్, రాజేశ్వర్ రావు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మురికి కూపంగా మొసంగి గ్రామం....



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం మొసంగి గ్రామం ప్రత్యేకాధికారుల పాలనలో మురికి కూపంగా తయారయ్యింది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక రోడ్లపైనే మురికి నీరు ప్రవహి స్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. కార్యదర్శికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా నిధులు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. త్వరలో గ్రామ సమస్యలపై కలెక్టర్‌ను కలుస్తామని గ్రామ యువకుడు కామసాని మధు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను.

## బిఆర్ఎస్ నిధులతో కల్వకుర్తిలో పలు వార్డ్ లలో సిసి రోడ్ పనులు ప్రారంభం



కల్వకుర్తి పట్టణంలోని 22.14 వార్డులలో సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. 22వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ భోజి రెడ్డి మాట్లాడుతూ 2023 బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 2023లో 10 కోట్లు సిసి రోడ్ పనులకు మంజూరు చేశారు. ఆ నిధులతో 22వ వార్డు 14వ వార్డు సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ భోజిరెడ్డి. 14వ వార్డు కౌన్సిలర్ బావండ్ల మధు బి ఆర్ ఎస్ కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫైజాబాద్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతమకంగా ప్రవేశపెట్టిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్. కార్యక్రమంలో బాగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుపంపిణీ కార్యక్రమం సోమవారం చీలాప్ చెడ్ మండల్ ఫైజాబాద్ గ్రామము లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి. నగేష్ . చేతుల మీదుగా చాకలి శిరీష తండ్రి వెంకటేశంకు సీఎంఆర్ఎఫ్ చెక్కుఅందజేశారు. ఆర్థిక పరమైన ఇబందులకుగురవుతున్న ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి ఆర్థిక సహాయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగేష్ బుచ్చిరెడ్డి వెంకటేశం

## రైతు భరోసా పై మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు**



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో వరంగల్ రైతు డిక్లరేషన్ ఏర్పాటు చేసింది. నేడు రైతులను మోసం చేస్తూ రైతుల ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీ నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రచేసింది. రైతు భరోసా ఎకరాకు 7500 సంవత్సరానికి 15000 చొప్పున ఇస్తామని చెప్పి నేడు 12000 ఇస్తామని చెప్పడం ఎంతో సిగ్గుచేటు అన్నారు. బోనస్ కూడా చెల్లిస్తామని చెప్పి పూర్తిగా చెల్లించకుండా పూట కదుగుతుంది. ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కూడా కాలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు, కృష్ణ, తక్కెళ్ళపల్లి బాబురావు, గూగుల్ వద్దు బాలు నాయక్, ఎస్కే మౌలానా, బుస అశోక్, భూక్య వెంకన్న, కోరే సుధాకర్, పసునూరి నరసయ్య, బైరెడ్డి జయపాల్ రెడ్డి, కర్ర గన్ రెడ్డి, ఆబోతు అశోక్, ఎస్కే నాగుల్ మీరా, తేజావత్ బాలు నాయక్, బందారపు శ్రీను, మణికంఠ,సాయి, మూలుకుంట్ల యాకన్న, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### క్యూ న్యూస్ శనార్తి తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



క్యూ న్యూస్ శనార్తి తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. జిల్లా స్టాఫ్ రిపోర్టర్ దినేష్ నాయక్, మిర్యాలగూడ ఇంచార్జ్ నడ్డి శివకృష్ణ, నల్గొండ ఇంచార్జ్ కలిమ్ ఖాన్, నకిరేకల్ రిపోర్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

### వరంగల్ జిల్లా స్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం గెలుపొందిన నర్సంపేట జోన్



వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిన్న సంగం మండల కేంద్రంలో జరిగిన వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీల్లో నర్సంపేట జోన్ (నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలు) బాలికల కబడ్డీ జట్టు ప్రథమ స్థానం గెలుపొందడం జరిగింది.. ప్రథమ స్థానం గెలుపొందిన నర్సంపేట జోన్ బాలికల కబడ్డీ జట్టును వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ , వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి రామ్ రెడ్డి , వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ , నర్సంపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి , నర్సంపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి గండి నర్సయ్య గౌడ్ , వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి కక్కెర్ల మల్లికార్జున్ గౌడ్ అభినందించారు..ఈ యొక్క కార్యక్రమంలో కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్, నర్సంపేట డివిజన్ సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు గూడెపు బిక్షపతి , గుండేటి రవీందర్ గౌడ్ , చెన్నబోయిన రామదాసు , బానోతు దేవిలాల్ , ఉరుసుల శేఖర్, కుంట విజేందర్ పాల్గొన్నారు...

## మెదక్ జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులుగా మల్లేష్ ముదిరాజ్



బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా పాపన్నపేట్ మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన నీరుడి మల్లేష్ ముదిరాజ్ గారిని నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని బీసీ ల అందరిని ఐక్యమత్యం తోటి ఏకతాటిపై తీసుకొచ్చి వారి సమస్యలపై ఎప్పటికప్పుడు బీసీ సమాజం కోసం కష్టపడతానని బీసీల ఐక్యమత్య మే నా బలమని నాపై నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉ పాధ్యక్షులుగా నియమించి నందుకు హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ అధ్యక్షుడు బీసీల టైగర్ ఆర్ కృష్ణయ్య ను మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందన్న రు. రాష్ట్ర అధ్యక్షులు జాజు ల శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు గంగారం వర్కింగ్ ప్రెసిడెంట్ బీ మరి శ్రీనివాస్, బెండ రమేష్ గ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి స్వరూప ముక్తా బాయ్, మెదక్ మండల అధ్యక్షులు అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి మోహన చారి తలారి సంతోష్ రాంచందర్ పెంటయ్య తదితరులు ఉన్నారు

### తెలంగాణ తల్లి విగ్రహం ముందు నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతాంగానికి సంఘీభావంగా ఎన్నికల ముందు ప్రతీ రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఎకరాకు 12 వేలు మాత్రమే ఇస్తామంటూ మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశానుసారం సోమవారం జన్నారం మండల కేంద్రాల్లో జన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజారం రెడ్డి సమక్షంలో నిరసన కార్యక్రమ%శీ% చేపట్టారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ




**రిపోర్టర్ సింగం కృష్ణ ,మునుగోడు ప్రతినిధి ,సంస్థాన్ నారాయణపురం, పుట్టపాక,జనవరి 06,(తెలంగాణ గళం):**

సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బండమీది పద్మ,దేవేందర్,లకు 38,000 రూపాయల చెక్కును పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి,గంజి కృష్ణ, జెల్లా మార్కండేయ, పిట్ట కృష్ణ, దేప ప్రవీణ్ రెడ్డి, గజం సత్యనారాయణ, గజం నరసింహ్మ, కానుగుల యాదయ్, దేప ప్రతాప్ రెడ్డి,సామల రాములు, కృష్ణ,లింగయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, విజయ్, మల్లేష్, సుందర్, స్వామి, వెంకటయ్య, వాసు, లింగస్వామి ,రమేష్ ,పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ,తదితరులు. పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో విద్యుత్ బీసీ ఉద్యోగుల మహాసభ

**-ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ,ఎంపీ ఈటల రాజేందర్,**



హైదరాబాద్ విశ్వేశ్వరయ్య భవనంలో జనవరి 8న బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు విద్యుత్ బీసీ ఉద్యోగుల 19వ రాష్ట్ర మహాసభ ఘనంగా జరగనుంది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, విద్యుత్ బీసీ సంఘం సలహాదారులు ఆర్. కృష్ణయ్య , ఎంపీ ఈటల రాజేందర్ హాజరుకానున్నారు. ఈ మహాసభలో విద్యుత్ సంస్థల్లో ఉన్న ప్రధాన సమస్యలు, ఉద్యోగుల డిమాండ్లపై చర్చించనున్నారు. విద్యుత్ బీసీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు కోడెపాక కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ సోమవారం పత్రిక ద్వారా ఈ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**మహాసభలో ప్రస్తావించనున్న ప్రధాన డిమాండ్లు:**

1. జూన్ 2, 2014 తర్వాత ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి.
2. మెరిట్ ప్రాతిపదికన సీనియారిటీలను ప్రకటించి ఇప్పటికే ఇచ్చిన పదోన్నతులను రెగ్యులర్ చేయాలి.
3. 1999 నుండి 2004 వరకు ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.
4. సుమారు 24,000 ఆర్టిజన్లకు అర్హతల మేరకు పదోన్నతులు ఇవ్వాలి.
5. ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ 15 వేల సీలింగ్‌ను ఎత్తివేసి వాస్తవ బేసిక్, డి ఎ లపై జమ చేయాలి.
6. జెన్కోలో కారుణ్య నియామకాలలో ఇంజనీరింగ్ అర్హత కలిగిన అభ్యర్థులకు సబ్ ఇంజనీర్ ఉద్యోగం ఇవ్వాలి.
7. విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ల నియామకాలలో 50% పోస్టులు బీసీ అధికారులచే భర్తీ చేయాలి.

ఈ మహాసభకు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో హాజరవుతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మేంద్రరావు, ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రుడు, నల్గొండ జిల్లా అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వై.వి.గిరి, బచ్చు రామ్ చందర్, సీతారాములు, చంద్రశేఖర్, రామ్మూర్తి, సత్యనారాయణ, ఈశ్వర్ తదితరులు పాల్గొంటారని పత్రికా ద్వారా వివరించారు.

## డిక్లరేషన్‌ను పట్టించుకోకపోవడంపై నిరసన తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు

2022లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండ జిల్లా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం వేదికగా రైతులకు పలు హామీలు ఇస్తూ,రైతు డిక్లరేషన్ సభను నిర్వహించి హామీ పత్రాన్ని విడుదల చేసిందని కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా అని చెప్పి రైతులకు ప్రతీ ఏటా ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి,ఏడాది గడిచిన ఆ హామీని అమలు చేయలేదన్నారు. తాజాగా రైతు భరోసా హామీకి కోత పెడుతూ ఎకరాకి కేవలం రూ. 12 వేలు మాత్రమే ఇస్తామని ప్రకటించడం, రైతులను మోసం చేయడమే అన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు ఆర్ట్స్ కళాశాల మైదానం వేదికగా నిరసన వ్యక్తం చేశారు నిర్బంధాలను ఛేదించుకుంటూ ఆర్ట్స్ కళాశాలకే చేరుకుని రైతు డిక్లరేషన్ పత్రాలను పాతిపెట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, సోదా కిరణ్,ఇండ్ల నాగేశ్వర్ రావు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, ఉడతల సారంగపాణి, పార్టీ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, బండి రజినీ కుమార్,వెంకన్న, కోటేశ్వర్ రావు,నయీముద్దీన్, నయీమ్ జుబేర్, వినయ్, రాజు, సదాంత్, రమేష్, వివేక్, వాసు, మిట్టపెల్లి రమేష్,యాదగిరి, శంకర్,సుమన్,ముర్తుజా,భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టియు టిఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా అనుముల రాజన్న ఏకగ్రీవ ఎన్నిక

పిఆర్ టియు టిఎస్ జన్నారం మండల శాఖ సర్వసభ్య సమావేశము సంఘ భవనంలో మండల శాఖ అధ్యక్షుడు కట్ట రాజమౌళి అధ్యక్షతన ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కొట్టే శంకర్, అధ్యక్షుడు కొండ జనార్ధన్ హాజరై పిఆర్టియు మండల శాఖ ఉపాధ్యాయ సమస్యల పట్ల సంఘ అభివృద్ధి పట్ల చేస్తున్న కృషిని కొనియాడారు. 2025 సంవత్సరానికి నూతన డైరీ క్యాలెండర్ ను, లక్షట్ పేట్ జూనియర్ సివిల్ జడ్జ్ అసదుల్లా షరీఫ్ ప్రత్యేక ఆహ్వానితులకు హాజరై వారి చేతుల మీదుగా నూతన క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల అంకితభావంతో పనిచేస్తూ పదో తరగతిలో చక్కటి ఫలితాలు విద్యార్థిలకు వచ్చే విధంగా సాధించాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు నూతన సంవత్సరంలో మంచి ఆరోగ్యంగా ఉండాలంటే చెడు అలవాట్లు విడి ఆరోగ్యకరమైన ఆహారం రోజువారి వ్యాయామము ముఖ్యంగా కూల్ డ్రింక్స్ కు దూరంగా ఉండాలని, దానిలో యచక్కర స్థాయి అధికంగా ఉండడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. అందరు కూడా ఈ నూతన సంవత్సరంలో కూల్ డ్రింక్స్ వాడకూడదని ఉపాధ్యాయులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో



సంఘంపట్ల నిరంతరం అంకితభావంతో, సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నా అనుమల రాజన్న ను మండల అధ్యక్షులు కట్ట రాజమౌళి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా అనుమల రాజన్న ఏకగ్రీవ ఎన్నుకొని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొండ జనార్ధన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్ విజయకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిట్టల రాజారావు, అప్పల మనోహర్, పెట్టం తిరుపతి, నెమలికొండ ప్రభాకర్ గాజుల చంద్రశేఖర్, జాజాల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు నెమలికొండ కాంతయ్య, బానోతు ప్రభాకర్, దండేపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లేష్, ఆర్ రవి, మండల ప్రధాన కార్యదర్శి నగూర్ సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు సీనియర్ కార్యకర్తలు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో నడుస్తుంది...ప్రతీకార పాలన

**-మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతుందని మాజీ ప్రభుత్వ చీఫ్ పి హనుమకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని,పోలీసులు అరెస్ట్ చేస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చిందని అన్నారు. 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిందని,కానీ ఏడాది పాలనలో చేసిందేమీ లేదన్నారు. ప్రజాపాలన అన్నారు కానీ ప్రతీకార పాలన సాగుతోందని, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ ప్రకటించి, నేడు వారి రైతు భరోసాలో కోత విధించి, రైతులను మోసం చేశారన్నారు. రుణ మాఫీని సగం సగం మాత్రమే చేశారని,మహిళలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి తప్ప మిగితా రూ. 2500,తులం బంగారం,గ్యాస్ సబ్సిడీ, విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వలేదన్నారు. ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రైతుల తరపున మాట్లాడేందుకు ప్రయత్నిస్తుంటే అక్రమ అరెస్ట్లు చేస్తున్నారు. ఒక ప్రజాప్రతినిధిని అని కూడా చూడకుండా ఘోరంగా అరెస్ట్ చేశారన్నారు. శ్రేణులపై లాఠీ చార్జ్ చేశారని,పలు పోలీస్ స్టేషన్లు తిప్పుతున్నారన్నారు. పోరాడుతున్న మాపై అక్రమ కేసులు పెడుతున్నారని,వరంగల్ లో కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ను అమలు చేసే వరకు పోరాడుతామన్నారు.



అరెస్ట్లతో పోరాటం ఆగదు. రైతుల తరపున పోరాడుతామని,మా నాయకులు కేటీఆర్, హరీష్ రావును అరెస్ట్ చేస్తే ఊరుకోబోమన్నారు. రైతుల తరపున బీఆర్ఎస్ శ్రేణులు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వరరావు, ఇమ్మడి లోహితరాజు, వరంగల్ పశ్చిమనియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్,నాయకులు సుంచు కృష్ణ, శ్రీధర్, రాంమ్మూర్తి ,షఫీ, ఖలీల్,కేతిరి రాజశేఖర్,బుద్దె వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.


## కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి జనవరి 6 తెలంగాణ గళం ప్రతినిధి**

కల్వకుర్తి మున్సిపాలిటీకి కేటీఆర్ గత ప్రభుత్వం లో మంజూరు చేసిన 10 కోట్ల టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులలో భాగంగా 14 వ మరియు 22 వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అదేవిధంగా పనులను నాణ్యతగా మరియు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సూర్య ప్రకాశ్, వైస్ చైర్మన్ షాహెద్ , కౌన్సిలర్లు యడ్మా భోజిరెడ్డి బావాండ్ల మధు, కిషోర్ రెడ్డి, తహెర్ అలీ, నూనె శ్రీను, కోఆప్షన్ మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజి మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్ గౌడ్, మాజి కౌన్సిలర్ సాదిక్, నాయకులు పసుల రంగా రెడ్డి, ఎడ్మ లక్ష్మారెడ్డి, నగేష్ గౌడ్, శ్రీధర్ యాదవ్, మాసుల క్రిష్ణయ్య, సూరి,భగత్ సింగ్, శేఖర్ రెడ్డి, మల్లేష్, బలగౌడ్, ప్రదీప్, ప్రశాంత్ రెడ్డి, మొక్రమ్, జాగిర్, మరియు కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు

## మునగాల సుశీలమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం మండలం మహమ్మదాబాద్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి నానమ్మ మునగాల సుశీలమ్మ దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ నేపథ్యంలో ఆమె యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్,బిక్షపతి నాయక్,దోనూరు జైపాల్ రెడ్డి,జక్కిడి చంద్రారెడ్డి,శ్రీరామ్ నాయక్,విజయ్ కుమార్,బద్దుల యాదగిరి ,సింగం కృష్ణ, బంధు మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ ను నిషేదించండి..

**-కోలా రవీందర్ ముదిరాజ్..**

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ ను నిషేదించాలని ప్రముఖ పర్యావరణ వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. నాణ్యత లేని ప్లాస్టిక్ ను తయారు చేస్తున్న పరిశ్రమలు, వాటిని విక్రయిస్తున్న విక్రయదారులపై సంబంధిత అధికారులు,జిహెచ్ఎంసి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, చూసి చూడనట్లు వదిలేయడం వలన హైదరాబాద్ నగరం ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయి ప్లాస్టిక్ హైదరాబాద్ గా మారిపోతుందని ముమ్మందు ప్లాస్టిక్ కు హైదరాబాద్ అంబాసిడర్ గా మారేప్రమాదం ఉందని విచారం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కవర్లతో నిండిన హైదరాబాద్ ను చూస్తుంటే చాలా బాధాకరంగా ఉందన్నారు. ఫంక్షన్ హాల్స్, హొటల్స్, దేవస్థానాల వద్ద నాణ్యత లేని ప్లాస్టిక్ కవర్లు,ఇస్తారకులు వాడడం వలన భవిష్యత్తులో మనం పర్యావరణాన్ని నాశనం చేసిన వారమవుతామని పేర్కొన్నారు. కాబట్టి నాణ్యత లేని ప్లాస్టిక్ తయారు చేస్తున్న, వాటిని విక్రాయిస్తున్న మరియు



వాడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. త్వరలో జరగబోయే పలు జాతర్లలో ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు ఖర్చు చేసి ఇక్కడికి వచ్చే భక్తుల క్షేమం కోసం పలు విభాగాల అధికారులు, సిబ్బందిని ఈ ఉత్సవాల్లో భాగస్వాములను చేయనున్నందున ఇక్కడ వాడే నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు, ఇస్తారకులు, బాటిల్స్ ఇతరత్ర ప్లాస్టిక్ వస్తువులపై నిషేదం విధించి, వాటిని విక్రయించిన,వాడిన వారిపై కఠిన చర్యలు చేపట్టి ప్లాస్టిక్ వాడకాన్ని కట్టడి చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలా ఎక్కడికక్కడ నాణ్యత లేని ప్లాస్టిక్ ని నియంత్రించి ప్లాస్టిక్ రహిత హైదరాబాద్ గా తీర్చిదిద్దాలని కోరారు.


## నల్లమోతు సిద్ధార్థ కి నూతన సంవత్సర-2025 శుభాకాంక్షలు తెలిపిన పార్టీ వేములపల్లి మండల ఉపాధ్యక్షుడు నక్క నాగరాజు, నక్క శ్రీధర్,

**తెలంగాణ గళం ప్రతినిధి: (మిర్యాలగూడ) నల్లగొండ జిల్లా బ్యూరో :జనవరి:06**



నూతన సంవత్సరం 2025 పురస్కరించుకొని మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు బి ఆర్ ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ ని మర్యాదపూర్వకంగా నూతన సంవత్సర-2025 శుభాకాంక్షలు తెలియజేశారు


## నూతన ఏఎంసి పాలకవర్గాన్ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



నూతనంగా నియమకమైన ఇంద్రవెల్లి మార్కెట్ కమిటి చైర్మన్, వచస్ ఛైర్మన్, పాలక వర్గం సభ్యులను, ఆ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంద్రవెల్లి టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ జహీర్, శౌకత్ పాషా, నేరళ్ళ సత్యనారాయణ, మాదిరే సత్యనారాయణ, మొహమ్మద్ సలీం, మైసా శ్రీనివాస్, ఏం సి కమిటీ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకోసం రైతు భరోసకు మద్దతుగా బిఆర్ఎస్ మండల నాయకుల నిరసన.

మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ సూచన మేరకు ఎల్కతుర్తి తహసిల్దార్ ఆఫీసులో ఆర్ ఐ సదానందం కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ కేసీఆర్ రైతుబంధు రేవంత్ రైతుల పాలిట రాబందు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి 15 వెలు ఇస్తామని హామీ ఇచ్చి 12 వెయ్యిలకు కుదించి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతంగానికి సంఘీభవంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ ఐ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సత్వరమే రైతులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మాటల ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసగించి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చి రైతుల పట్ల చిన్నచూపు చూస్తుంది అన్నారు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి రైతుబంధు రైతు బీమా పెంచుతాం అని హామీలు ఇచ్చి మోసగించింది అన్నారు తక్షణమే 15000 రైతులకు రైతుబరస ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు రైతు భరోసా పెంచుతాం రైతులకు రుణమాఫీ ఏకకాలంలో రెండు లక్షలు చేస్తాం అని హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి రైతులను మోసగించిందని అన్నారు తక్షణమే రైతు భరోసా 15000 పెంచాలని ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు ఈ



కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి రైల్వే బోర్డు సభ్యులు యేల్తురి స్వామి మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు రాష్ట్ర నాయకులు గోళ్లే మహేందర్ సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్ వొడితల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టి గౌడ్ సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి చెవుల కొమురయ్య వెంకటేష్ యాదవ్ రాజేశ్వరరావు కుర్ర సాంబమూర్తి గౌడ్ సంపత్ రావు దూలం సుధాకర్ సల్పాల కుమారస్వామి, రమేష్, కే రవీందర్ రెడ్డి బాపూరావు తక్కలపల్లి స్వామి రావు కోరే రాజ్ కుమార్, ఉట్కూరి కార్తీక్, కృష్ణ సాయి సుర సాంబరాజు మహిళ నాయకులు భాగ్య మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి టౌన్ రిపోటర్, (తెలంగాణ గళం) జనవరి 06:**



వనపర్తి పట్టణంలో నాగవరం 10 వ వార్డుకు చెందిన మండల వెంకటమ్మ గారు అనారోగ్యం బాగు లేక మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ గారు వనపర్తి ఏమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉమేష్ చిన్న రాములు రమేష్ ఆంజనేయులు భాస్కర్ ముష్టి శివ అందరూ కలిసి మరణించిన మండల వెంకటమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది

## మంత్రివర్గ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**-కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు దుబ్బాక నవీన్**



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో విస్తరించబోయే మంత్రి వర్గంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాక నవీన్. తెలంగాణ రాష్ట్రం,మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డి గారి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగల సత్తా గల నాయకుడు అంటే రాజగోపాల్ రెడ్డి అన్నారు. గతంలో ఎంపీ గా ఎమ్మెల్యే గాఎమ్మెల్సీ గా అనుభవం ఉన్న గొప్ప నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కితెలంగాణ రాష్ట్ర ప్రజలు మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని కోరుకుంటున్నారని దుబ్బాక నవీన్ తెలిపారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం....



**తెలంగాణ గళం ప్రతినిధి: నల్లగొండ జిల్లా బ్యూరో:జనవరి:06**

నల్లగొండ జిల్లా అనుముల మండల కేంద్రంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కింద ప్రతి ఎకరాకి రూ. 12,000 ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, నాయకులు రాజా రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, కాకునూరు నారాయణ గౌడ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సినిమా



## హాట్ లుక్‌లో పొలిమేర నటి కామాక్షి భాస్కర్ల

పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది. పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.

## షాహిద్ కపూర్ 'దేవా' టీజర్ రిలీజ్

బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవా  బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రూపొందుతుండగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. పూజ హెగ్దే, పావేల్ గులాటి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. షాహిద్ రూత్‌లెస్ పోలీస్‌గా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ టీజర్‌ను మీరు చూసేయండి.




## సినిమాల్లోకి అకీరా నందన్ ఎంట్రీ



పెళ్లి, పిల్లల తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న రేణూ దేశాయ్ 2023 లో రవితేజ టైగర్ నాగేశ్వర రావు సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది. ఇందులో ఆమె పాత్రకు మంచి పేరు వచ్చింది. దీంతో రేణు మళ్లీ సినిమాల్లో బిజీ అవుతుందనుకున్నారు. అయితే అలాంటిదేమీ జరగలేదు. టైగర్ నాగేశ్వర రావు విడుదలై ఏడాదిన్నర గడిచినా ఇప్పటివరకు ఏ కొత్త సినిమాను అనౌన్స్ చేయలేదీ అందాల తార. ప్రస్తుతం సామాజిక సేవా కార్యక్రమాలతో రేణూ దేశాయ్ బిజి బిజీగా ఉంటోంది. అనాథ పిల్లలు, పర్యావరణం, మూగ జీవాల సంరక్షణ కోసం తన వంతు కృషి చేస్తుంటుంది. అలాగే తన ఫాలోవర్స్‌ని కూడా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని సోషల్ మీడియా వేదికగా కోరుతూ ఉంటుంది. ఇటీవలే మూగ జీవాల కోసం తన కూతురు ఆద్య పేరు మీదగా ఒక ఎన్‌జీవోను కూడా స్థాపించింది రేణూ దేశాయ్. కాగా చాలా రోజుల తర్వాత విజయవాడకు వచ్చిన ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొంది. మొదట ఇంద్ర కీలాద్రి అమ్మారిని దర్శించుకున్న ఆమె సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొంది. ఆ తర్వాత తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమానికి కూడా హాజరయ్యిందామె. ఈ సందర్భంగా రేణూ దేశాయ్‌కు ఒక ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. 'మీ కుమారుడు అకీరా నందన్ సినిమాల్లోకి ఎప్పుడు వస్తున్నాడు' అని రేణూను అడిగారు. దీనికి స్పందించిన ఆమె.. ' ఈ సమయం కోసం నేను కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఒక తల్లిగా మీ అందరికంటే నాకే ఎక్కువ ఆసక్తి ఉంటుంది. అతను ఎప్పుడు ఓకే అంటే అప్పుడే. అకిరా నందన్ ఇష్టంతోనే సినిమాల్లోకి రావాలి. అంతవరకు వెయిట్ చేయండి' అని చెప్పుకొచ్చింది రేణూ దేశాయ్. కాగా పవన్ కల్యాణ్ నటిస్తోన్న ఓజీ సినిమాలో అకీరా నందన్ నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సుజిత్ తెరకక్కిస్తోన్న ఈ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాలో పవన్ చిన్నప్పటి రోల్ అకీరా పోషిస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



## బాలకృష్ణ 'డాకు మహారాజ్' ట్రైలర్ రిలీజ్

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌లో బాలయ్య డాకు మహారాజ్ పాత్రతో పాటు నానాజీ అనే డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ వోల్టేజీతో ఉన్న ఈ ట్రైలర్ చూస్తుంటే బాలయ్య మరో హిట్ కొట్టబోతున్నాడని తెలుస్తుంది.